# కొండా ఇంటి ముందుకు రావాలన్నా

# దమ్ముండాలి

2 లో..

నాలుక ఉందని ఏదైనా మాట్లాడితే పరకాలలో ఉరికిస్తా

మంత్రి పదవికోసం కోయ దొరలతో పూజలు చేయించిన చరిత్ర నీది

కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు






వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

బుధవారం 21, జూన్, 2023 16 పేజీలు


8 లో..



## అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు సంసిద్ధంగా ఉండాలి







## విద్య విశ్వమానవ ప్రగతికి తొలిమెట్టు



16లో..

మంత్రి ఎర్రబెల్లి



# కొండా ఇంటి ముందుకు రావాలన్నా దమ్ముండాలి



వరంగల్ జూన్20 ప్రభాతవార్త:

కొండా మురలీధర్ ఇంటి ముందుకు రావాలంటేనే భయ భ్రాంతులకు గురైటోడు ఇవ్వాళ మాట్లాడే టోడా అని కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్సే కొండా మురలీధర్ రావు అన్నారు. సోమవారం ప్రెస్ మీట్లో పరకాల ఎమ్మెల్యే చేసిన అనుచిత వ్యాఖ్యలకు మంగళవారం పాత్రికేయుల సమావేశంలో ఘాటుగానే స్పందించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ధర్మారెడ్డి నువ్వు నా ఇంటికి మూడు రోజులు వచ్చి నీ ఊరు ప్రగతి సింగారం బ్రిడ్జి బతిలాడి నా దగ్గర 14 కోట్ల బ్రిడ్జ్ నీకు అప్ప చెప్పడం జరిగింది. అంతకు ముందు నువ్వు నంది పైపుల అమ్మి బతికిటోనివి కోయదొరలకు 50 లక్షలు ఇచ్చి మంత్రి పదవి రావాలని పూజలు వేయించుకున్న నీవా నా గురించి మాట్లాడేది, ధర్మారెడ్డి మైసమ్మ సాక్షిగా చెబుతున్నా వచ్చే ఎన్నికల్లో నిన్ను ఒడగొట్టుడు కాయం. కార్యకర్తలకు ఏదైనా ఇబ్బంది ఉంటే ఆదుకునేది జిల్లాలో ఎవరైనా ఉన్నారు అంటే అది కేవలం కొండా దంపతులు మాత్రమే. ఆగ్రం పహాడ్ లో మూడున్నర ఎకరాల స్థలంలో మా అమ్మానాన్నల పేరు మీద విగ్రహాలను పెట్టడం జరిగింది, నీక ధమ్ముంటే నువ్వు కూడా మీ అమ్మనాన్నలకు భూమి ఇవ్వు వారికి నేను వచ్చి సన్మానం చేస్తా. నువ్వు డెవలప్మెంట్ గురించి అడిగినవ్ చలివాకు ప్రాజెక్టు, శాయంపేట మండల కేంద్రంలో 14 ఎకరాలలో మోడల్ కాలేజ్, ఆత్మకూర్ పోలీస్ స్టేషన్ స్థలం నాది నేను కొనిచ్చిన, వంచనగిరిలో కస్తూర్బా స్కూల్, మోడల్ కాలేజ్ ఎవి అన్ని మీ అయ్య కట్టించాడా అని ప్రశ్నంచాడు. అక్రమాలను బయటపెట్టే జర్న లిస్టులకు రక్షణ కరువు అవుతుంది సామాన్య ప్రజల పరిస్థితి ఏంటో అర్థం చేసుకోవాలి. పరకాలలో నువ్వు నన్ను ఉరికించడం కాదు మా కార్యకర్తలు నాయకులే నిన్ను ఉరికిస్తారు చూసుకో నేను ధైర్యంగా పరకాలకు పోతా ప్రచారం చేస్తా నీకు దమ్ముంటే నీ కార్యకర్తలతో నన్ను ఆపడానికి ప్రయత్నించు. అధిష్టాన నిర్ణయానికి కట్టుబడి ఉంటు ఎవరికి టికెట్ ఇచ్చినా గెలిపించే బాధ్యత నాదేనని అన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ తూర్పు పరకాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, డివిజన్ అధ్యక్షులు, కొండ అభిమానులు, కొండ అభిమానులు, సాల్గొన్నారు.

## మహాధర్నాను విజయవంతం చేయాలి

కురవి, జూన్20, ప్రభాతవార్త

వికలాంగుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జూలై 10 ఢిల్లీలో జరిగే మహాధర్నాను విజయవంతం చేయాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్‌ఖాజా పిలుపునిచ్చారు. మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం నిత్యవసర సరుకుల ధరలు పెరిగినందున చాలీచాలని పెన్షన్ డబ్బులతో కుటుంబ పోషణ కష్టమవుతుందని ప్రభుత్వం వికలాంగులకు రూ.10వేల పెన్షన్ అందించి వికలాంగ కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. ఈ సమావేశంలో సంఘం నాయకులు రణం గౌరమ్మ, రడం సారయ్య, బత్తుల ఉప్పలయ్య, ఆంబోతు వీరభద్రచారి, ముత్తయ్య, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## గుండ్రాతిమడుగు పాఠశాలలో విద్యాదినోత్సవం

కురవి, జూన్20, ప్రభాతవార్త

రాష్ట్ర అవతరణ దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం మండలంలోని గుండ్రాతిమడుగు జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో విద్యాదినోత్సవాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన సర్పంచ్ జంగిలి హరిప్రసాద్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన ఆంగ్లమాధ్యమంలో బోధన, నాణ్యమైన భోజనం, పాఠ్యపుస్తకాలు, దుస్తులు అందించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా విద్యార్ధిని విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. గత సంవత్సరం 10వ తరగతిలో అత్యధిక మార్కులు సాదించిన వెలిమిశెట్టి హిందును శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాఘవేందర్, జబ్బార్, యాదగిరి, నరేందర్, లక్ష్మణ్, బిక్షపతి, విజయ్, లలిత, రమ, విద్యార్థులు పాల్గొన్నారు.

## డిగ్రీకళాశాలలో ఘనంగా విద్యాదినోత్సవం

గార్ల, జూన్20 ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్రవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా విద్యాధినోత్సవం సందర్బంగా మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీకళాశాలలో విద్యాదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్బంగా కళాశాల ప్రిన్సిపాల్ ఏ.నర్సమ్మ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమే మాట్లాడుతు విద్యాదినోత్సవం సందర్బంగా విద్యార్థులలో సృజనాత్మకతను, నైపుణ్యాలను వెలికితీయాలని కమీషనర్ ఆదేశాల మేరకు కళాశాలలో వ్యాసరచన, వకృత్వ, డ్యాన్స్, రంగోలి, చిత్రలేఖనం, వంటి కళలో పోటీలు నిర్వహించడం జరిగిందన్నారు. విద్యయొక్క గొప్పతనాన్ని వివరించి కళాశాలలో అనుభవజ్ఞులైన అద్యాపకులు, నాణ్యమైన విద్య అందించబడుతుందని ఆమే పెర్కొన్నారు. ఈకార్యక్రమంలో ప్రముఖులు ఎడ్ల అప్పయ్య, వైస్‌ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మణ్‌రావు, అద్యాపకులు అజిత్, డాక్టర్ సుందరయ్య, రాజేష్, సాయికుమార్, స్వర్ణ, దుర్గ, సిబ్బంది అరుణ్, రసీద్, విద్యార్థులు, తదితరులున్నారు.

## సర్కారు విద్యకు బీఆర్ఎస్ ప్రభుత్వం జీవంపోసింది

ప్రభుత్వ చీఫ్‌విప్

ప్రభాతవార్త- హన్మకొండ:

ఉమ్మడి రాష్ట్రంలో నిర్లక్ష్యానికి గురైన సర్కారు విద్యకు బిఆర్ఎస్ ప్రభుత్వం జీవం పోసింది సీఎం కేసిఆర్ ప్రతిష్టాత్మకంగా తీసుకొని అమలు చేస్తున్న మన ఊరు మన బడి కార్యక్రమంతో సర్కారు బడులు కొత్తరూపు సంతరించుకున్నాయని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్, ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. తెలంగాణ గురుకులాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ధి ఉత్సవాలలో భాగంగా అంబేద్కర్ భవనంలో ఏర్పాటు చేసిన విద్య దినోత్సవంలో ప్రభుత్వం చీఫ్‌విప్ దాస్యం వినయ్ భాస్కర్ పాల్గొని మాట్లాడారు. నాణ్యమైన విద్యావిధానం, ఇంగ్లీష్‌మీడియంలో బోధన, సన్నబియ్యంతో భోజనంతో ప్రభుత్వ పాఠశాలల్లో పెరుగుతున్న విద్యార్థుల నమోదు, 2 రాష్ట్ర వ్యాప్తంగా 26,065 ప్రభుత్వ పాఠశాలల్లో మూడు దశల్లో మౌళిక వసతులు, మెరుగుపరచేందుకు మన ఊరు- మన బడి, ఆంగ్ల మాధ్యమంలో బోధించడానికి అనుగుణంగా ఉపాధ్యాయులందరికి శిక్షణ. పేద విద్యార్థులు విదేశాల్లో ఉన్నత విద్య అభ్యసించడానికి 20లక్షల ఉపకార వేతనం, టీ-సాట్ ఛానళ్లతో విద్యార్థులకు ఈ లెర్నింగ్ ద్వారా దేశానికే ఆదర్శం మన ఊరు- మన బడి పునాది నుంచి పై కప్పు వరకు సర్కారు బడి బలోపేతం మన ఊరు మన బడి, మన మస్తీ బడి ఆభయం. అందరకీ మెరుగైన విద్య అందించాలన్న ముఖ్యమంత్రి కేసిఆర్ సంకల్పానికి నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలోనే మెరుగైన విద్య

చిన్నగూడూరు, జూన్20, ప్రభాతవార్త

ప్రభుత్వ పాఠశాలలోనే మెరుగైన విద్య అందుతుందని చిన్నగూడూరు మండలంలోని జయ్యారం ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తాళ్ళ తెజోన్నతరెడ్డి అన్నారు. రాష్ట్ర అవతరణ దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం పాఠశాలలో విద్యా దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థులతో కలసి ఉపాధ్యాయులు గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కార్పోరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందుతుందన్నారు. గత సంవత్సరం పాఠశాలలో 100శాతం ఉత్తీర్ణత సాదించినట్లు తెలిపారు. ఇంగ్లీస్ మీడియంలో విద్య అందించడం జరుగుతుందని, ప్రతి ఒక్కరు ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు. ఈ సందర్భంగా విద్యార్ధి విద్యార్థులకు పుస్తకాలు, దుస్తులు పంపిణీ చేశారు. అదేవిధంగా పాఠశాలలో డిజిటల్ తరగతిగదిని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి వల్లూరి పద్మావెంకట్‌రెడ్డి, సర్పంచ్ చెవుల రాధముత్తయ్య, ఉపసర్పంచ్ బత్తిని రమేష్, విశ్రాంత పిఎస్ హెచ్‌ఎం పానుగంటి ప్రభాకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు ఉపేందర్, మురళి, మధు, కిషన్, మోహన్‌రెడ్డి, రత్న, విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

### పాఠశాల ప్రధానోపాధ్యాయునికి ఉత్తమ అవార్డు:

జయ్యారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తాళ్ళ తెజోన్నతరెడ్డికి జిల్లా ఉత్తమ ప్రధానోపాధ్యాయుని అవార్డు రాగా కలెక్టర్ చేతుల మీదుగా అందుకున్నాడు. దీంతో గ్రామ ప్రజలు, ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో జయ్యారం పాఠశాల హెచ్‌ఎంగా తనకు అవార్డు రావడం సంతోషకరంగా ఉందని తనపై మరింత బాధ్యత పెరిగిందన్నారు.

## ఆరె కులస్తులకు లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించాలి

ప్రభుత్వం డిమాండ్ చేసిన రాష్ట్ర కన్వీనర్ జెండా రాజేష్

ప్రభాతవార్త- హన్మకొండ:

తెలంగాణ ప్రభుత్వం కులవృత్తుల వారికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం పథకాన్ని అమలు చేస్తున్న దానిలో ఆరెకులస్తులైన పేదలకు అవకాశం కల్పించి, ఆరెలను ఆదుకోవాలని ఆరెకుల సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ జెండా రాజేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హన్మకొండ బాల సముద్రము శ్రీనివాసనగర్‌లో గల ఆరె సంక్షేమ సంఘం భవనమలో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఆరె సంక్షేమ జిల్లా కమిటీల ఆధ్వర్యంలో ఈ రోజున ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ముఖ్య అతిథిగా జెండా రాజేష్ పాల్గొని ప్రసంగిస్తూ వ్యవసాయాన్ని, వ్యవసాయ కూలీని వృత్తిగా స్వీకరించిన ఆరె కులస్తులు, వ్యవసాయ దారుల నుండి వ్యవసాయ కూలీలుగా మారి దుర్భరమైన జీవితాన్ని అనుభవిస్తున్న పేదలను గుర్తించి బిసి కులవృత్తుల వారికి అందిస్తున్న లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించాలన్నారు. అందుకు దరఖాస్తు చేసుకునే గడువును కూడా మరో వారం రోజులు పొడిగించాలని రాజేష్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మారుజోడు రాంబాబు, జిల్లా అధ్యక్షులు ఇంగ్లే శివాజీ, రాష్ట్ర కార్యదర్శులు గుండెకారి రంగారావు, దుమాల సుధాకర్, పకిడె సాంబాబు, ఆరెకుల విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు మోటె చిరంజీవి, జిల్లా నాయకులు, కొల్లూరు కండే రావు, పేర్వాల లింగమూర్తి, కౌడగాని మోహన్‌రావు, కుడ్ల మనోహర్, దీపక్, జి.నిరంజన్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

## కేయూ విద్యార్థి ఉద్యమాకారుల త్యాగాలకు గుర్తింపులేదా..!

ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 20 ప్రభాతవార్త :

యూనివర్శిటీ విద్యార్థి ఉద్యమకారులు పోషించిన పాత్ర తెలంగాణ సమాజాన్ని చైనత్యవంతులు చేసిందని అందులో కేయూ విద్యార్థి నాయకుల పాత్ర వెలకట్టలేనిదని, ఆ తానయగాలకు పోరాటానికి స్వరాష్ట్రం ఏర్పడి దశాబ్ధంలోకి అడుగుపెట్టిన సరైన గుర్తింపు భవిష్యత్‌కు భరోసా లేకుండా పోయిందని కేయూ విద్యార్థి ఉద్యమకారులు తమ ఆవేదన వ్యక్తంచేశారు. మంగళవారం కేయూ దీక్షా స్థలి ప్రాంగణంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ అప్పటి సీమాంధ్ర ప్రభుత్వాన్ని గడగడలాడించిన చరిత్ర కేయూ విద్యార్థి నాయుకల సొంతమని, పొలికేక పాదయాత్రలు, రాయనిగూడెం, మానుకోట మిలియన్ మార్చ్, ఛలో హైదరాబాద్ సాగరహారం చలో అసెంబ్లీ లాంటి కార్యక్రమాలలో కాకుండా తెలంగాణ ఉద్యమ కీలక ఘటనలో కేయూ విద్యార్థులు పోషించిన పాత్ర అద్వితీయమైనదని, లాఠీదెబ్బలు, పోలీస్ కేసులు, జైలు జీవితం, విలువైన జీవితం కోల్పోయి నిత్యనిబంధాలు ఎదుర్కొన్నారన్నారు. ఇంతటి త్యాగం చేసిన నేటి వరకు విద్యార్థుల త్యాగాలకు గుర్తింపు లేకుండా పోయిందన్నారు. సీఎం కేసీఆర్‌ను కలిసిన పలు సందర్భాలలో ఉద్యమకారుల సమస్యలపై మాట్లాడితే సానుకూలత వ్యక్తం చేసినప్పటికీ ఉమ్మడి ప్రజాప్రతినిధులు కేయూ విద్యార్థినాయకులకు సమస్యలను ఆవేదనను సీఎం ముందు ఉంచడంలో విఫలమైన్నారన్నారు. ఉద్యమకారుల భరోసాని కల్పించడంలో వివక్షతను పాటిస్తున్నారని ఈ వ్యవహార శైలిని ఖండిస్తున్నామన్నారు. రాబోయే ఎన్నికల్లో అన్ని పార్టీలో విద్యార్థి ఉద్యమకారులకు టికెట్లు కూడా కేటాయించాలని డిమాండ్‌చేశారు. సమావేశంలో డాక్టర్ సాధు రాజేష్, డా.ఫిరోజ్‌పాషా, డా.చిర్రరాజు, డా.మంద వీరస్వామి, డా.దేవోజీనాయక్, డా.పాలమాకుల కొమురయ్య, జోరిక రమేష్, మాచర్ల శరతచంద్ర, విజయ్‌కన్నా,డా.చల్లా శ్రీనివాస్, రాజు, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## వంట వార్పు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

ప్రభాతవార్త- హన్మకొండ:

జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే దశాబ్ధి దగా నిరసన కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన వంటవార్పు కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. టిపిసిసి ఆదేశాలు మేరకు తెలంగాణ దశాబ్ధి ఉత్సవాల పేరుతో బిఆర్ఎస్ ప్రభుత్వం నిధులు, వెచ్చిస్తూ పార్టీ ప్రచార కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుంది. దశాబ్ధి ఉత్సవాలను బిఆర్ఎస్ సొంత వ్యవహారంలా నిర్వహిస్తూ ప్రభుత్వ ఖర్చులను దుర్వినియోగం చేస్తుందని, ప్రభుత్వం చేస్తున్న ఈ కార్యక్రమాలను నిరసిస్తూ హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల జూన్ 22న దశాబ్ధి దగా పేరుతో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వంపై నిరసన కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించింది. అందులో భాగంగా ఈ నెల జూన్ 22న ఉదయం 10 గంటల నుండి హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం, అశోకజంక్షన్ (కాంగ్రెస్ పార్టీ కూడలి) వద్ద వంట వార్పు కార్యక్రమం అనంతరం ర్యాలీగా వెళ్లి కేసిఆర్ హామీ ఇచ్చి అమలు చేయని ప్రధానమైన పది హామీలను గుర్తు చేస్తూ హన్మకొండ ఆర్డీవో గారికి వినతిపత్రం సమర్పించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు, కవులు, కళాకారులు, విద్యావంతుల, అద్వకేట్స్ డాక్టర్లు, మైధావులు, యూనివర్సిటీ విద్యార్థి నాయకులు, నిరుద్యోగులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, పార్టీ శ్రేణులు, బిఆర్ఎస్ పార్టీకి వ్యతిరేకంగా పోరాడే రాజకీయ పార్టీల నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, పార్టీ శ్రేణులు పాల్గొన్ని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని హన్మకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నాయిన రాజేందర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

## స్థలం ఆక్రమించిన వ్యక్తిపై పోలీస్టేషన్‌లో ఫిర్యాదు

నర్సంపేట, జూన్ 20, ప్రభాతవార్త

పట్టణంలోని పిఎసిఎస్ సంఘం స్థలాన్ని ఆక్రమించిన గంప రాజేశ్వర్‌రావుపై స్థానిక పోలీస్ స్టేషన్‌లో సొసైటి చైర్మన్ మురాళ మోహన్‌రెడ్డి ఫిర్యాదు చేశారు. వివరాలు ఈ విధంగా ఉన్నాయి. గంప రాజేశ్వర్ అతని ఇద్దరు కుమారులు సొసైటి గేటు పక్కన ఉన్న స్థలం మాదంటూ మొరం పోసి కారు పార్కింగ్ చేసుకున్నారు. ఇట్టి స్థలం సొసైటికి సంబందించిందని కారు ఇక్కడి నుంచి తీయాలని అడుగగా అతని కుమారులు మేము ఈ కారును తీయము ఇది మా భూమి అంటూ కార్యాలయం మీదకి వచ్చి సిబ్బంది, తనపై దుర్భాషలాడారని మేము గంపోల్లం మా గురించి మీకు తెలియదు, నీవు ఎళ్లకాలం చైర్మన్‌గా ఉంటావా నీ సంగతి చూస్తాం అంటూ నానా బూతులు తిడుతూ బెదిరింపులకు పాల్పడ్డారని చైర్మన్ తెలిపారు. కబ్జాకు గురైన భూమిని సంఘానికి అప్పగించి తగిన న్యాయం చేయాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.

# అక్రమంగా మొరం తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

పర్వతగిరి జూన్ 20, ప్రభాతవార్త
పర్వతగిరి మండలం కల్లెడ ఊర చెరువు నుండి ఎలాంటి అనుమతులు లేకుండా మట్టి తరలిస్తున్నారు. పెద్ద పెద్ద మిషిన్లు, ట్రాక్టర్లతో అక్రమంగా మట్టిని తరలిస్తున్న ఆఫీసర్లు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తు న్నారు. ప్రభుత్వ పనులకు ఉపయోగిస్తున్నామని చెబుతూ మట్టిని ప్రైవేటు వ్యక్తులకు అమ్ము కుంటూ సొమ్ము చేసుకుంటున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చెరువులో నుంచి మట్టిని తీయడంతో పెద్దపెద్ద గోతులలోకి నీరు రావడంతో తరుచూ ప్రమాదాలు చోటుచేసుకొని మనుషులు, పశువులు ప్రాణాలు తెలియకుండానే పోతున్నాయని విచారం వ్యక్తం చేస్తున్నారు. రెవిన్యూ మైనింగ్ ఆఫీసర్ల పర్మిషన్ లేకుండానే ఇష్టారాజ్యంగా తవ్వకాలు చేపట్టి సొమ్ము చేసుకుంటున్నారని అధికారులు వెంటనే మట్టి దందాను నిలిపేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# అనారోగ్యంతో వ్యక్తి ఆత్మహత్య



కాటారం, జూన్ 20, ప్రభాతవార్త
అనారోగ్యంతో వ్యక్తి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన కాటారం మండలంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే..కాటారం మండలం దేవరాంపల్లి గ్రామానికి చెందిన మునిందర్(38) గత కొన్ని రోజులుగా నడుము నొప్పితో బాధపడుతున్నాడని, నొప్పి తీవ్రతరం కావడంతో సోమవారం రాత్రి గ్రామ శివారులోని చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. సంఘటన స్థలాన్ని కాటారం ఎస్ఐ చంద్రగిరి శ్రీనివాస్ పరిశీలించి వివరాలు సేకరించారు. మృతునికి భార్య లావణ్య, కుమారుడు ఉన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మహదేవపూర్ సామాజిక వైద్యశాలకు తరలించారు. మృతుని భార్య లావణ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు.

## పాఠశాలలు ఆదర్శవంతంగా కొనసాగాలి: డీఈవో వాసంతి



చెన్నారావుపేట, జూన్ 20, ప్రభాతవార్త
మౌళిక సదుపాయాలు అందుబాటులో ఉన్నం దున ప్రభుత్వ పాఠశాలలు ఆదర్శంగా కొనసాగాలని జిల్లా విద్యాశాఖాధికారిని వాసంతి అన్నారు. తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా మండలంలో మంగళవారం విద్యావేడుకలు నిర్వహించారు. ఇందులో భాగంగా స్థానిక ఖాదర్‌పేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నూతనంగా నిర్మాణం చేపట్టి పూర్తి అయిన భవనాలను గ్రామ సర్పంచ్ అనుముల కుమారస్వామి జిల్లా విద్యాశాఖాధికారిని వాసంతి, మండల స్పెషల్ ఆఫీసర్ బాలకృష్ణతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేటుకు దీటుగా విద్యనందించాలన్నారు. ఇందుకోసం ప్రభుత్వ కృషి ఎంతో ఉందన్నారు. దీనికి అనుగుణంగా ఉపాధ్యాయులు సైతం తమవంతు బాధ్యతలు నిర్వహించి పాఠశాల అభివృద్ధికి పాటుపడాలన్నారు. అలాగే విద్యార్థుల తల్లిదండ్రులు సైతం అండగా నిలిచి ప్రభుత్వ పాఠశాలలను మరింత భలోపేతం చేసుకోవాలన్నారు. అనంతరం నూతన విద్యాసంవత్సరం తరగతులను ప్రారంభించి విద్యార్థులకు మధ్యాహ్నభోజనంలో రాగిజావ అందించారు. కాగా మండలంలోని అన్ని పాఠశాలలో ఈ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇందులో ఎంపిడివో భారతి, ఎంఇవో రత్నమాల, పాఠశాల హెచ్ఎం కట్లస్వామి, పంచాయతీ కార్యదర్శి వీరన్న, తదితరులు ఉన్నారు.

## ఎఆర్‌పిఎస్ మహాసభ కరపత్రాల ఆవిష్కరణ



చెన్నారావుపేట, జూన్ 20, ప్రభాతవార్త
ఎంఆర్‌పిఎస్ మహాసభ కరపత్రాలను స్థానిక పాతముగ్దుంపురం గ్రామంలో మంగళవారం ఆవిష్కరించారు. నర్సంపేట పట్టణంలో ఈ నెల 23న ఎంఆర్‌పిఎస్ మహాసభ నిర్వహించనున్నారు. ఈ మేరకు మండల ఇంచార్జి తడుగుల విజయ్‌మాదిగ ఆధ్వర్యంలో కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మాదిగలను మోసం చేసేందుకే ప్రయత్నిస్తుందన్నారు. ఇచ్చిన హామి మేరకు కేంద్రం ఎస్సీ వర్గీకరణకు కట్టుబడి ఉండాలన్నారు. వచ్చే వర్షాకాల పార్లమెంట్ సమావేశాల్లో వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలన్నారు. కాగా ఎఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణమాదిగ వస్తున్న ఏదున మహాసభలను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వేల్పుకొండ రాజు, మాతంగి బాబు, మేకల సదానందం, జన్ను రవి, అబ్బదాసు దిలీప్, బర్ల దేవదాసు, అశోక్, మదార్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ నిబంధనలు పాటించని ప్రైవేటు స్కూల్స్‌పై చర్యలు తీసుకోవాలి



నర్సంపేట, జూన్ 20, ప్రభాతవార్త
ప్రభుత్వ నిబంధనలు పాటించని ప్రైవేటు స్కూల్స్‌పై చర్యలు తీసుకోవాలని ఎబిఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఎంఈవో కార్యాలయంలో సీఆర్‌పి భారత్‌కి ఎబిఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రైవేటు స్కూల్స్ యాజమాన్యాలు స్కూళ్ల పేర్లు ముందు టెక్నో ఐఐటి, మెడికల్, గ్లోబల్ పేర్ల మీద ప్రచారం నిర్వహిస్తూ విద్యార్థుల నుండి అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని ఏదైన ప్రభుత్వ నిబంధనల ప్రకారం స్కూల్ రిజిస్ట్రేషన్ చేసుకున్నారో అదే పేర్ల మీద ప్రచారం నిర్వహించుకోవాలని కానీ దానికి భిన్నంగా వ్యవహరిస్తున్నారన్నారు. అదేవిధంగా ప్రైవేటు స్కూల్లో ప్రభుత్వ నిబంధనల ప్రకారం పాఠ్యపుస్తకాలు అమ్మకూడదు, కానీ ఇష్టానుసారంగా పాఠ్యపుస్తకాలు పేర్ల మీద విద్యార్థుల నుండి అధిక మొత్తంలో ఫీజు వసూలు చేస్తూ విద్యార్థులను ఇబ్బందికి గురి చేస్తు న్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌశిక్, విజేందర్, ప్రమోద్, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## న్యూట్రిషన్ కిట్లు గర్భిణీలకు వరం



చెన్నారావుపేట, జూన్ 20, ప్రభాతవార్త
రాష్ట్ర ప్రభుత్వం అందించే న్యూట్రిషన్ కిట్లు గర్భిణీ స్త్రీలకు వరం లాంటివని నర్సంపేట డిప్యూటి డీఎం అండ్ హెచ్‌వో డా.ప్రకాష్ అన్నారు. ఇటీవలే రాష్ట్ర ప్రభుత్వం గర్భిణీలకు పోషక విలువలతో కూడిన కిట్లను అందించేందుకు శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగానే చెన్నారావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అర్హులైన గర్భిణీ స్త్రీలకు మంజూరి అయిన న్యూట్రిషన్ కిట్లను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కిట్లలో వెలకట్టలేని ఎన్నో పోషక పదార్థాలు ఉన్నాయన్నారు. పుట్టబోయే శిశువుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టిందన్నారు. కిట్లు అందుకున్న ప్రతి గర్భిణీ స్త్రీ పూర్తి స్థాయిలో వినియోగించుకొని ఆరోగ్యవంతులుగా ఎదిగి ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు సరోజ, సుమన్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## ఉరివేసుకొని మహిళా మృతి




దుగ్గొండి, జూన్ 20, ప్రభాతవార్త
దుగ్గొండి మండలం తిమ్మంపేట గ్రామానికి చెందిన బైరి లక్ష్మి(63) అనే మహిళా ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు దుగ్గొండి ఎస్ఐ నవీన్‌కుమార్ తెలిపారు. స్థానిక ఎస్ఐ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. తిమ్మంపేట గ్రామానికి చెందిన లక్ష్మి మంగళవారం తెల్లవారు జామున తన ఇంట్లో ఉరి వేసుకొని మృతిచెందినట్లు ఎస్ఐ వివరించారు. మృతురాలి కుమారుడు బైరి మధు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## కళాశాల సిబ్బందికి ప్రశంసాపత్రాలు



కేసముద్రం, జూన్ 20, ప్రభాతవార్త
తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం నిర్వహించిన విద్యాదినోత్సవాన్ని పురస్కరించుకొని కేసముద్రం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జూనియర్ అసిస్టెంట్, రికార్డు అసిస్టెంట్లుగా విధులు నిర్వహిస్తున్న బి.నరేష్‌కుమార్, తాజుద్దీన్‌లకు ఉత్తమ ఉద్యోగులుగా ప్రశంసా పత్రాలు అందజేసారు. జిల్లా ఇంటర్మీడియట్ అధికారి కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో ఈ ప్రశంసాపత్రాలను పంపిణి చేసారు. ఈ సందర్భంగా జిల్లా ఇంటర్మీడియట్ అధికారి సత్యనారాయణ వీరికి మెమెంటోలు, సర్టిఫికెట్లు అందజేసి శాలువాలతో సత్కరించారు. కాగా తమ కళాశాల ఉద్యోగులు ఉత్తమ సేవా ప్రశంసాపత్రాలు అందుకోవడం పట్ల కేసము ద్రం కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం హర్షం వ్యక్తం చేసారు.

## పలకరించిన తొలకరి చినుకులు



చెన్నారావుపేట, జూన్ 20, ప్రభాతవార్త
మండలంలో తొలకరి జల్లు కురువడంతో ప్రజలు ఎంతో ఉపశమనం పొందారు. ఇన్ని రోజుల పాటు వేసవి కాలంలో రోజు రోజుకు వడగాలులు, పెరుగుతున్న ఉష్ణోగ్రతలతో జనం ఉక్కిరిబిక్కిరి అయ్యారు. కొంత మంది వడదెబ్బ తగిలి మృత్యువాత పడగా కొంత మంది అస్వస్థత చెందారు. ఎండ తీవ్రత తట్టుకోలేక ప్రజలు నైరుతి రుతుపవనాల రాక కోసం ఎదురు చూశారు. ఎప్పుడెప్పుడు తొలకరి జల్లులు పలుకరిస్తాయని ప్రజలు, మరోవైపు దుక్కులు దున్ని విత్తనాలు నాటేందుకు రైతన్నలు సిద్ధమయ్యారు. ఈ క్రమంలో మంగళవారం సాయంత్రం ఓ మోస్తారు తొలకరి వర్షం కురిసింది. దీంతో ఇప్పటి వరకు ఎండ వేడితో అల్లాడిన ప్రజలు, ఇతర జీవరాశులు సైతం తొలకరి వర్షాలతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఏదేమైనా వర్షాకాలం ప్రారంభమైనట్లే అని ప్రజలు పంట సాగుకు సన్నద్ధమవుతున్నారని చెప్పవచ్చు.

# రెండున్నర ఏండ్లు దాటిన పిల్లలను అంగన్‌వాడీలో చేర్పించాలి

**-మహదేవపూర్ సిడిపిఓ ఆర్.రాధిక**
**-దామెరకుంటలో బడిబాటలో పాల్గొన్న సిడిపిఓ రాధిక**



కాటారం, జూన్ 20, ప్రభాతవార్త

రెండున్నర సంవత్సరాలు దాటిన పిల్లలందరినీ అంగన్‌వాడీలో నమోదు చేయాలని మహదేవపూర్ సిడిపిఓ ఆర్.రాధిక సూచించారు. కాటారం మండలంలోని దామెరకుంట గ్రామ పంచాయతీలో మన ఊరు మన అంగన్‌వాడీ బడిబాట కార్యక్రమంలో మంగళవారం దామెరకుంట 1,2 సెంటర్‌లలో అంగన్‌వాడీ బడిబాట ర్యాలీ, అక్షరభ్యాసాలను నిర్వహించారు. ఈకార్యక్రమంలో సిడిపిఓ రాధిక, సూపర్‌వైజర్ వీణలు పాల్గొని మాట్లాడారు. అంగన్‌వాడీ సెంటర్‌లలో టైంటేబుల్ ప్రకారం విద్యను అందించడం జరుగుతుందని అన్నారు. సెంటర్‌లలో చేపించే కృత్యాలు మంచి అలవాట్లు, నేను నాపరిసరాలు-సంభాషణ, పూర్వ గణిత భావనలు, ఆటలు, సంసిద్ధత, భాషా పరిచయం -ఇంగ్లీషు, శాస్త్రీయ పరిజ్ఞానం, కథలు, సృజనాత్మకత అంశాలు, పాటలు, సంస్థిత, భాషా పరిచయము-తెలుగు కృత్యాల వలన ఎన్నో అభివృద్ధులు సాంఘీక, భాషా, వ్యక్తిగత ఉద్వేగాభివృద్ధి, బడికి సంసిద్ధత(పిల్లలకు) 5సంవత్సరాల లోపు పిల్లలందరికి మెదడు అభివృద్ధి ఎక్కువగా ఉంటుందన్నారు. కావున పిల్లలందరికి ఆటపాటల విద్య అందించాలని సిడిపిఓ రాధిక వివరించారు. విద్యతో పాటు పౌష్టికాహారాన్ని అంగన్‌వాడీలో మాత్రమే అందుతుందని చెప్పారు. రెండున్నర సంవత్సరాల నుండి 5సంవత్సరాల వయస్సున్న పిల్లలదరినీ అంగన్‌వాడీ సెంటర్‌లోనే చేర్పించాలని ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో వారితో పాటు ఎంపిటీసీ బాసాని రవి, ఉపసర్పంచ్ ఏ.చంద్రశేఖర్, ఏఎన్ఎం విజయ, స్కూల్ టీచర్ ఈశ్వరి, అంగన్‌వాడీ టీచర్లు సుజాత, వసుమతి, రాజ్యలక్ష్మీ, జయలక్ష్మీ, వెంకటలక్ష్మీ, త్రివేణీ, కౌసల్య, స్వప్న, రజిత, ఆయాలు సునీత, మంజుల, తల్లులు పాల్గొన్నారు.






## ఇండ్ల స్థలాలు ఇప్పించాలని తహాశీల్దార్‌కు వినతి

కాటారం, జూన్ 20, ప్రభాతవార్త

కాటారం మండలకేంద్రంలోని ఎస్సీ కాలనీ వాసులకు ఇండ్ల స్థలాలు ఇప్పించాలని కాటారం తహాశీల్దార్ లక్కాకుల జీవాకర్ రెడ్డికి కాటారం ఎంపిపి పంతకాని సమ్మయ్య ఆధ్వర్యంలో ఎస్సీ కాలనీకి చెందిన మహిళలు వినతి పత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ..మండలంలో అనేక మంది నిరుపేదలు ఉన్నారని, ప్రభుత్వ పథకాలకు నోచుకోక కనీసం ఉండడానికి గూడు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. అలాంటి కడు పేదలకు ప్రభుత్వం నుండి ఇంటి స్థలాలు, డబుల్ ఇండ్లను మంజూరు చేయించే విధంగా చొరవ తీసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు చీమల వెంకటస్వామి, ఎస్సీకాలనీ మహిళలు పాల్గొన్నారు.

## ఘనంగా విద్యా దినోత్సవం



మల్హర్‌రావు, జూన్ 20, ప్రభాతవార్త

మండలకేంద్రమైన తాడిచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలతో పాటు మండలకేంద్రమైన తాడిచర్ల, మల్లారం, వల్లెంకుంట, రుద్రారం తదితర గ్రామాల్లోని జడ్పీహెచ్ఎస్ ప్రైమరీ పాఠశాలల్లో తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా రాష్ట్ర అవతరణ వేడుకలను పురస్కరించుకొని విద్య దినోత్సవ వేడుకలను మంగళ వారం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ దేవరాజ్, అధ్యాపకులు ప్రవీణ్, నరేందర్, కర్ణాకర్, తాడిచర్ల హైస్కూల్ ప్రధానోపాధ్యా యులు వనపర్తి కుమారస్వామి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సరస్వతీ ఆలయంలో సామూహిక అక్షరాభ్యాసం



మహదేవపూర్(కాటారం), జూన్ 20, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరంలో గల శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి దేవస్థానంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా దేవాదాయ ధర్మాదాయ శాఖ కమీషనర్ ఆదేశాల మేరకు విద్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా శ్రీ మహా సరస్వతి అమ్మవారి ఆలయంలో సామూహిక అక్షరాభ్యాసం, సరస్వతి అమ్మవారికి ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహించి, విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు, పలకల వితరణను నిర్వహించారు. ఈకార్యక్రమంలో కాళేశ్వరం సర్పంచ్ వెన్నపురెడ్డి వసంత, కాళేశ్వరం ఎంపిటీసీ రేవెళ్లి మమత, ఆలయ ధర్మకర్తలు అడప సమ్మయ్య, కామిడి రాంరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్థులు, భక్తులు, అర్చకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మావోలకు ప్రవేశం లేదని ఎలుగెత్తి చాటిన గుత్తికోయలు

మహాముత్తారం, జూన్ 20, ప్రభాతవార్త



మహాముత్తారం మండలం సింగారం గ్రామంలోని దండేపల్లి జీకేలో కార్డెన్ సెర్చ్ నిర్వహించి మావోయిస్టులకు ఇక్కడ ప్రవేశం లేదని, ప్రస్తుతం ప్రజలకు ప్రభుత్వం నుండి అన్ని రకాల వసతులు లభిస్తున్నాయని ఎస్ఐ సుధాకర్ దాసరి తెలిపారు. మావోయిస్టులకు కాలం చెల్లిందని మావోయిస్టులకు ఎవరూ సహకరించ కూడదని తెలిపారు. గ్రామంలో ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు సంచరిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. అంతేకాకుండా ఎండలు విపరీతంగా ఉన్నందున వడదెబ్బ కొట్టకుండా తగు జాగ్రత్తలు తసీఉకోవాల్సిందిగా సూచించారు. వారితో పాటు సివిల్ పోలీసులు, సిఆర్‌పిఎఫ్ జవాన్‌లు పాల్గొన్నారు.

## సెక్షన్ అధికారి శ్రీనివాస్ రెడ్డికి ఉత్తమ అవార్డు

మల్హర్‌రావు, జూన్ 20, ప్రభాతవార్త



తెలంగాణ ఆవిర్భావించి పది సంవత్సరాలు పూర్తి చేసుకునకన సందర్భంగా సిఎం కెసిఆర్ నేతృత్వంలో చేపట్టిన తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండలంలోని కొయ్యూరు రేంజ్ పరిధిలో గల తాడిచర్ల సెక్షన్ అధికారి శ్రీనివాస్ రెడ్డికి హరితహారం పరిశుభ్రత, పచ్చదనం, మొక్కల పెంపకానికి అవార్డును మంగళ వారం రాష్ట్ర శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి, జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా, డిఎఫ్ఓ భూక్య లావణ్య చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. ఈసందర్భంగా సెక్షన్ అధికారి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడారు.

## జర్నలిస్టులపై దాడి హేయమైన చర్య

**-ఖండించిన ఐజేయు జిల్లా, మండల నాయకులు**



మల్హర్‌రావు, జూన్ 20, ప్రభాతవార్త

కేటీఆర్ వరంగల్ పర్యటనలో భాగంగా విధి నిర్వాహణలో ఉన్న జర్నలిస్టులను, కెమెరామెన్‌లపై కొందరు పోలీసులు దాడి చేయడం హేయమైన చర్య అని, దీనిని టియూడబ్ల్యుజే(ఐజేయు) జిల్లా కోశాధికారి చింతల కుమార్ యాదవ్, మండల అధ్యక్షుడు ముడితనపెల్లి ప్రభాకర్ తీవ్రంగా ఖండిస్తున్నట్లుగా తెలిపారు. ఈసందర్భంగా మంగళవారం మండలకేంద్రమైన తాడిచర్లలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. పోలీసుల మాదిరిగానే జర్నలిస్టులు తమ విధుల నిర్వహణలో భాగస్వామ్యం అవుతున్నారనే విషయాన్ని సంబంధిత పోలీసు అధికారులు గుర్తించాలని కోరారు. కేటిఆర్ పర్యటన సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్న జర్నలిస్టుల పట్ల ఏసిపి స్థాయి అధికారి అనుచితంగా ప్రవర్తించడమే కాకుండా సెల్‌ఫోన్‌లు లాక్కొని వీడియో డిలీట్ చేయడం సరికాదన్నారు. అదేవిధంగా కార్యక్రమంలో వీడియో జర్నలిస్ట్ వెంకట్‌పై ఒక ఎస్ఐ స్థాయి అధికారి భానుప్రసాద్ దాడికి పాల్పడడం అన్యాయం అన్నారు. ఇలాంటి దుర్మార్గమైన చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండాలని పోలీస్ ఉన్నతాధికారులను, ప్రభుత్వాన్ని కోరారు.

## ఉత్తమ కంప్యూటర్ ఆపరేటర్‌గా వరప్రసాద్

కాటారం, జూన్ 20, ప్రభాతవార్త



తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం విద్యా దినోత్సవాన్ని జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పలువురుని ఉత్తములుగా గుర్తించి ఘనంగా సన్మానింప జేశారు. ఇందులో భాగంగా కాటారం మండల విద్యావనరుల కేంద్రంలో కంప్యూటర్ ఆపరేటర్‌గా విధులు నిర్వర్తిస్తున్న సిరిసిల్ల వరప్రసాద్ సేవలను గుర్తించి ప్రభుత్వం ఉత్తమ కంప్యూటర్ ఆపరేటర్‌గా గుర్తించింది. ఈసందర్భంగా వరప్రసాద్‌ను భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి, జయశంకర్ భూపాలపల్లి జడ్పీ ఛైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్, జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రాలు శాలువాతో పాటు జ్ఞాపికను అందజేసి ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా వరప్రసాద్ మాట్లాడుతూ..సేవలను గుర్తించి సన్మానించినందుకు గాను ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ప్రకటించారు.

## ఉత్తమ ప్రధానోపాధ్యాయుల ఎంపిక

మహాముత్తారం, జూన్ 20, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం నుండి ఉత్తమ ప్రధానోపాధ్యాయులు ఎంపికైనట్లు తెలిపారు. బొర్లారం పాఠశాల జయ మధూకర్ రావు, కొర్లకుంటలోని నాయకపోడ్ కాలనీ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సంధ్యారాణి, మహాముత్తారం ఉత్తమ ఎస్ఎంసీ ఛైర్మన్‌గా పోచయ్య, ఉత్తమ పేరెంటుగా అజ్మీర భాస్కర్‌లు ఎంపికైనట్లు తెలిపారు. ఈమేరకు జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి, జడ్పీ ఛైర్‌పర్సన్‌ల ఆధ్వర్యంలో విద్యా దినోత్సవం సందర్భంగా సన్మానించినట్లు తెలిపారు.

# పర్వతగిరిలో ఘనంగా విద్యాదినోత్సవం



**పర్వతగిరి, జూన్ 20, ప్రభాతవార్త**

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పర్వతగిరిలో ఘనంగా విద్యాదినోత్సవాన్ని తెలంగాణ దశాబ్ధి ఉత్సవాల సందర్భంగా జరుపుకున్నారు. తెలంగాణ దశాబ్ధి ఉత్సవాల సందర్భంగా జరుగుతున్న కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సర్పంచ్ చింతపట్ల మాలతి సోమేశ్వరరావు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమం కోసం ఎన్నో మంచి కార్యక్రమాలను చేపడుతుందని అందులో భాగంగా ఈ సంవత్సరం నుండి నోటు పుస్తకాలు రాగిజావా అందిస్తోందని తెలియజేశారు. విద్యార్థిని విద్యార్థులు చక్కని వేషాదారణలో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో గ్రామ కూడలి వద్ద విద్యార్థులను వీధి నాటకం ప్రదర్శించారు. అనంతరం పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు, ఎండిజ జలీల్ జెండా ఆవిష్కరించారు. ప్రధానోపాధ్యాయులు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాగిజావ పంపిణి కార్యక్రమం మొదలైంది. విద్యార్థిని విద్యార్థులకు ప్రభుత్వం వారి నోటు పుస్తకాలు, పాఠ్య పుస్తకాలు, ఏకరూప దుస్తూలు పంపిణి చేయడం జరిగింది. బోనాలు బతుకమ్మలు, తెలంగాణ సంస్కృతి సంప్రదాయ వేషదారణతో కార్యక్రమం ఆధ్యాంతం పండగ వాతావరణం తలపించింది. ఈ కార్యక్రమంలో ఎంపిటిసిలు, మాడుగుల రాజు, మాట్లాడుతూ విద్యార్థులు చక్కగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బొట్ల మమేంద్ర, ఉపసర్పంచ్ శ్రీరంగు జనార్ధన్, ఎస్ఎంసి చైర్మన్ లూనావత్ రాజేందర్, పూర్వ విద్యార్థుల కమిటీ సభ్యులు తీగల వీరస్వామిగౌడ్, గారే జయరావు పాల్గొన్నారు. కృపాల్, రమేష్, బస్కే రాజు, హరిలాల్, గూడ రాజు, వంశీమోమన్, డాక్టర్ మడత భాస్కర్,అశోక్, ప్రతిభ, శాంతికిరణ్, కృష్ణకుమారి, సురేఖ, ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

**కేజీబీవీలో....**

దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా విద్యాదినోత్సవాన్ని కేజీబీవీ పర్వతగిరి పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర దశాబ్ధి ఉత్సవాలలో భాగంగా విద్యా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సర్పంచ్ మాలతి సోమేవ్వర్‌రావు, ఎంపిటిసి రాజు, ఎంపిటిసి మహేంద్ర, ఉపసర్పంచ్ జనార్ధన్, వార్డు మెంబర్ రజిత తదితరులు పాల్గొన్నారు.






## భైరవ సమేత ఆంజనేయస్వామి భక్తుల బైక్ ర్యాలీ

**పర్వతగిరి, జూన్ 20, ప్రభాతవార్త**

మండలంలోని కల్లెడలో భైరవసమేత ఆంజనేయస్వామి భక్తులు మంగళవారం బైక్ ర్యాలీ నిర్వహించారు. మండలంలోని కల్లెడ పర్వతగిరి బూర్గుమడ్ల, దౌలత్నగర్, చింతనెకొనంకడ, ఏనుగల్లు, వడ్లకొండ, నారాయణపురం, రోల్లకల్లు, చౌటపల్లి అన్నారం రాంపూర్ మేచరాజపల్లి తదితర గ్రామాల్లో ఈ ర్యాలీ నిర్వహించారు. కాగా కల్లెడ బూర్గుమడ్ల శివారు ఊరచెరువు కట్టదగ్గర బుదవారం భైరవ సమేత అంజనేయస్వామి దేవాలయ నిర్మాణానికి భూమి పూజ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంఆనికి పంచయతీరాజ్ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్, ఆర్డీఎఫ్ వ్యవస్థాపకుడు ఎర్రబెల్లి రాంమ్మోహన్‌రావు తదితరులు హాజరువుతున్నట్లు వారు వివరించారు.



## ఘనంగా విద్యా దినోత్సవ వేడుకలు

**రాయపర్తి, జూన్ 20, ప్రభాతవార్త**

మండల కేంద్రంలో ఉన్న ఉన్నత పాఠశాలలో విద్యార్థులచే గ్రామ పురవీధుల వెంట ర్యాలీ నిర్వహించడం జరిగింది. తెలంగాణ దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా విద్యా దినోత్సవం నిర్వహించారు. ఈ ర్యాలీలో గ్రామ ప్రథమ పరులు సర్పంచ్ గారే నర్సయ్య, ఎంపిటిసి ఐత రామ చంద్రన్, ఎస్ఎంసీ చైర్మన్ కుమారస్వామి, పాఠ శాల ప్రదానోపాధ్యాయులు ఉమాదేవి, తదితరులు పాల్గొని ర్యాలీని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్, ఉపాధ్యాయులు రావుల భాస్కరరావు, శివపురం వీరభద్ర శర్మ, గాదె ప్రవీణ్ రెడ్డి, గుగులోతు సునీత, మమత, రోహిణి, సీఆర్పి స్వర్ణ తదితరులు పాల్గొన్నారు.

## విద్యతో విలువ పెరుగుతుంది

**ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 20 ప్రభాతవార్త :**



విద్యతో విలువ పెరుగుతుందని విశ్రాంత కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ ఆచార్యులు గుమ్మడవెల్లి కృష్ణమూర్తి అన్నారు. విశ్వవిద్యాలయ సెనెట్‌హాల్‌లో మంగళవారం దశాబ్ధి ఉత్సవాలలో భాగంగా నిర్వహించిన విద్యా దినోత్సవంలో ముఖ్య అతిథిగా హాజరై ఎడ్యుకేషన్ అండ్ స్కిల్ అనే అంశంపై బోధనా బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. విస్తృత మార్పులుజరుగుతున్నా ప్రపంచంలో నైపుణ్యాల ఆవశ్యకత అనివార్యం అన్నారు. భారతదేశంలో విలువలకు ప్రాధాన్యత పెరగాలన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాసరావు మాట్లాడారు. కార్యక్రమం అనంతరం శాలువా జ్ఞాపిక, బోకేతో ఆచార్య కృష్ణమూర్తిని సన్మానించారు. బోధనా బోధనేతర సిబ్బంది, పరిశోధకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## సిఎం కేసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

**రాయపర్తి, జూన్ 20, ప్రభాతవార్త**



మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తెలంగాణ దశాబ్ధి ఉత్సవాలలో భాగంగా మంగళవారం విద్యాదినోత్సవం పురస్కరించుకొని టీపీఎస్, టీజీఎల్ఏ, జీసీఎల్ఏ-475 ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కేసిఆర్ చిత్రపటానికి కళాశాల డైరెక్టర్లు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ట్రిప్స్ రాష్ట్ర నాయకులు భైరి సుధాకర్ మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్య లభిస్తుందని అన్నారు. కాంట్రాక్టు అధ్యాపకుల సర్వీస్‌లను క్రమబద్ధీకరించి బదిలీలు చేసినందుకు సీఎం కేసిఆర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర 390 జూనియర్ కళాశాలలకు భవనాలు కనీస వసతులు కల్పించడం, ఉద్యోగులకు జులై నెలలో నూతన పీఆర్సీ వేసి 30 శాతం ఐఆర్ మంజూరి చేస్తూ బకాయి ఉన్న డీఏలు మంజూరి చేయాలని కోరారు. వివిధ సమస్యలతో క్రమబద్ధీకరణ కానీ ఒకేషనల్ అండ్ జనరల్ కాంట్రాక్టు అధ్యాపకులందరి సర్వీస్‌లను క్రమబద్ధీకరించాలని అన్నారు. ఉద్యోగులకు సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను అమలు చేయాలని, ఇంటర్మీడియట్ విద్యాలో ఉద్యోగులకు సాధారణ బదిలీలు చేపట్టాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గారే నర్సయ్య, ఎంపిటిసి ఐత రాంచందర్, సోమయ్య, ఉపేంద్రచారి, రాజు, నాగరాజు, శ్రీనివాస్, రాజు, నవీన్‌కుమార్, రాజేందం పాల్గొన్నారు.



## కుట్టు శిక్షణతో మహిళలు ఆర్థిక ప్రగతి సాధించాలి

**రాయపర్తి, జూన్ 20, ప్రభాతవార్త**

కుట్ట మిషన్ శిక్షణతో మహిళలు ఆర్థిక ప్రగతి సాధించాలని ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, జెడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ధి ఉత్సవాలలో భాగంగా మంగళవారం మండలంలోని కొత్తూరు గ్రామంలో తెలంగాణ విద్యా దినోత్సవం సందర్భంగా కొత్తూరు జెడ్పిపిఎస్ఎస్ పాఠశాలలో విద్యా దినోత్సవం వేడుకలలో పాల్గొని విద్యార్థులకు పాఠశాల పుస్తకాలు పంపిణీ చేశారు. అనంతరం ఉచిత కుట్టు శిక్షణ కేంద్రంలో కుట్టు శిక్షణ పూర్తి చేసుకున్న ఒకటవ బ్యాచ్‌కు చెందిన 50 మంది మహిళలకు కుట్టు మిషన్‌లు స్థానిక సర్పంచ్ కందికట్ల స్వామి ఆధ్వర్యంలో వారు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ పరిశీలకురాలు పంజా కల్పన, మండల విద్యాధికారి నోముల రంగయ్య, జిల్లా రైతు బంధు డైరెక్టర్ మందటి సుదర్శన్ రెడ్డి, స్థానిక ఎంపీటీసీ కందికట్ల రాధమ్మ రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ వర్ధన్నపేట నియోజకవర్గ ఇంచార్జ్‌గా చాడ మరియ(సురేఖ) నియామకం

**రాయపర్తి, జూన్ 20, ప్రభాతవార్త**



వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని వర్ధన్నపేట అసెంబ్లీ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్‌గా చాడ మరియ(సురేఖ)ను నియమిస్తూ టీటీడీపీ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. మంగళవారం హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ భవన్‌లో మరియ (సురేఖ)కు రాష్ట్ర పార్టీ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ నియామక పత్రాన్ని అందజేసినట్లు మరియ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మరియ మాట్లాడుతూ వర్ధన్నపేట నియోజకవర్గంలో టీడీపీ బలోపేతం కోసం అహర్నిశలు కృషి చేసి పూర్వ వైభవం తీసుకువస్తానని అన్నారు. తన నియామకానికి సహకరించిన పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, జాతీయ ప్రదాన కార్యదర్శి నారా లోకేష్, టీటీడీపీ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్, రాష్ట్ర, జిల్లా నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఉత్తమ సర్పంచ్ అవార్డు అందుకున్న గారే నర్సయ్య

**రాయపర్తి, జూన్ 20, ప్రభాతవార్త**



తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ధి ఉత్సవాలలో భాగంగా నిర్వహించిన హరితహారంలో రాయపర్తి గ్రామ పంచాయతీ ఉత్తమ గ్రామ పంచాయతీగా రాష్ట్ర ప్రభుత్వం గుర్తించడంతో పాటు గ్రామంలో పల్లె ప్రకృతి వనం, బృహత్ పల్లె ప్రకృతి వనం, రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలువడంతో సర్పంచ్ గారే నర్సయ్య, పంచాయతీ కార్యదర్శి గుగులోతు అశోక్‌లను ఉత్తమ సర్పంచ్, కార్యదర్శిగా ఎంపిక చేసి సోమవారం హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో రాష్ట్ర అటవీశాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి చేతుల మీదుగా అవార్డులను అందుకున్నారు.

# విద్యార్థుల అభ్యున్నతే ప్రభుత్వం లక్ష్యం



- విద్యా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

**నర్సంపేట, జూన్ 20, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్య, విద్యార్థుల అభ్యున్నతి కోసం ఎంతో కృషి చేసిందని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా నర్సంపేట విద్యాశాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలంగాణ విద్యా దినోత్సవ వేడుకల్లో నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పాల్గొని మన ఊరు మనబడి కార్యక్రమం ద్వారా రూ. 2301 కోట్లతో నియోజకవర్గంలోని మన ఊరు మన బడి/ మన బస్తి- మనబడి కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గంలోని పలు ప్రభుత్వ పాఠశాలలో మౌళిక వసతుల కోసం నిర్మించిన నూతన భవనాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్య ఓ తపస్సు, విద్య అనేది తొలి ఉషస్సు... ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దామని, సకల సౌకర్యాలతో ప్రభుత్వ పాఠశాలలో విద్యాభోధన జరుగుతుందని డిజిటల్ క్లాస్‌రూమ్స్, నూతన ఫర్నిచర్లతో ప్రభుత్వ పాఠశాలలకు కార్పొరేట్ కళ. నూతన తరగతి గదులు, వంటశాలలు, టాయిలెట్ల నిర్మాణం. ఉచిత పాఠ్యపుస్తకాలు, స్కూల్ యూనిఫామ్స్, మధ్యాహ్న భోజనం, రాగిజావా, పౌష్టికమైన ఆహారం అందిస్తున్న తెలంగాణ ప్రభుత్వ. ఉన్నతమైన విద్య అందరికి ఉచితంగా అందాలనే లక్ష్యంతో మన ఊరు- మన బడి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. నియోజకవర్గంలో నిరుపేద విద్యార్థుల భవిష్యత్‌కు మహర్దశ పట్టనుందని, ఉమ్మడి జిల్లాలోనే నర్సంపేట నియోజకవర్గం ఎడ్యుకేషనల్ హబ్‌గా మారుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్, ఎంపిపిలు, జడ్పిటసిలు, డీఈవో, ప్రిన్సిపాల్, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, కౌన్సిలర్లు, ఇతర ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### నెక్కొండలో..

తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా విద్యా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సూరిపల్లి యందు ఈ కార్యక్రమాన్ని ఘనంగ నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుజన్‌తేజ ఆధ్వర్యంలో విద్యార్థులచే గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమానినికి ముఖ్య అతిథిగా మండల పరిషత్ డెవలప్మెంట్ అధికారి ప్రవీణ్‌కుమార్ హాజరై వీరు విద్యార్థులకు, పుస్తకాలు యూనిఫామ్ అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని ప్రజాప్రతినిధులు, సర్పంచ్ గీతభాస్కర్, ఎంపిటిసి సరిత, ఎస్ఎంసీ చైర్మన్ వెంకటమల్లు, గ్రామస్తులు, సుధీర్‌రెడ్డి, కొమ్మాలు, ఎస్ఎండీసీ మెంబర్ భాస్కర్, రాజులు, పాల్గొన్నారు.

### నల్లబెల్లిలో..

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం ప్రభుత్వం నిర్వహించిన తెలంగాణ విద్యాదినోత్సవ వేడుకల్లో నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి స్థానిక జడ్పిటిసి జడ్పిఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్నలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. మండలంలోని రేలకుంట ఎంపిపిఎస్ పాఠశాలలోని ఇటీవల మంజూరి అయిన మన ఊరు మనబడి కార్యక్రమంలో నిర్మించిన పాఠశాల భవనాన్ని ఎమ్మెల్యే పెద్ది ప్రారంభించగా మండలకేంద్రంలోని ఎంపిపిఎస్ పాఠశాల భవనాన్ని పెద్ది స్వప్న ప్రారంభించారు. అనంతరం మండల కేంద్రంలోని విద్యార్థులచే భారీ ర్యాలీ నిర్వహించడంతో పాటు ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవడం మనందరి బాధ్యతని ప్రతిజ్ఞ చేశారు. ప్రతి గ్రామంలో తెలంగాణ విద్యాదినోత్సవ వేడుకల్లో భాగంగా జాతీయ పథకాన్ని ఆవిష్కరించి మిఠాయిల పంపిణి కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఊడ్గుల సునిత ప్రవీణ్‌గౌడ్, వైస్ ఎంపిపి గందె శ్రీలత, శ్రీనివాస్‌గుప్తా, తహసీల్దార్ దూలం మంజుల, ఎంపిడివో విజయ్‌కుమార్, సర్పంచ్‌లు నానబోయిన రాజారాం, సిద్దారి రత్నాకర్‌రావు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, మండల విద్యాధికారి చదువుల సత్యనారాయణ, ఎంపిటిసిలు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు 3పాల్గొన్నారు.

# గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలలను భలోపేతం చేయాలి

**దుగ్గొండి, జూన్ 20, ప్రభాతవార్త**

గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలలను భలోపేతం చేసేవిధంగా ప్రతి ఒక్కరు నిరంతరం పాటుపడాలని ఎంపిపి కాట్ల కోమాల భద్రయ్య, ఎంఆర్వో సంపత్‌కుమార్ అన్నారు. మండలంలోని గిర్నిబావి మహాత్మజ్యోతి రావుపూలే గురుకుల పాఠశాల మండల కేంద్రం ప్రభుత్వం హైస్కూల్ మల్లంపల్లి, నాచినపల్లి, తిమ్మంపేట, కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో మంగళవారం దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా విద్యా దినోత్సవం నిర్వహించి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పాటశాలలో డిజిటల్ తరగతులను ప్రారంభించారు. విద్యార్థుల తల్లిదండ్రులను శాలువాలతో, మెమెంటోలతో ఘనంగా సన్మానం చేశారు. గ్రామ



పురవీదుల గుండా విద్యార్థులు ర్యాలీ చేశారు. మండల స్థాయిలో మొదటి స్థానంలో నిలిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. మల్లంపల్లి గ్రామంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులకు సర్పంచ్‌లు బొట్టు పెట్టి పాఠశాలకు ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటే ఉచిత విద్య మధ్యాహ్న హోజనం పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, దుస్తూలు ఉపకార వేతనం ప్రభుత్వం అందిస్తుందన్నారు. ప్రైవేటు పాఠశాల కంటే ప్రభుత్వ పాఠశాలలో డిజిటల్ తరగతులు ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. నిరుపేద విద్యా ర్థులు ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. పాఠశాలలో మౌళిక వసతులు ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు దగ్గరలో ఉన్న పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మోడెం విద్యాసాగర్, చుక్క రమేష్, ప్రధానోపాధ్యాయుడు నవీన్ కుమార్, స్వామి, వెంకటేశ్వర్లు, దేవేందర్, దుర్గాప్రసాద్, ఉపాధ్యాయులు దొమ్మటి బిక్షపతి, వెంకటేశ్వర్లు, కిరణ్, మురళీధర్, స్వామి, మొగిళి, నిర్మళ, నర్సింహారెడ్డి, దేవేందర్, అజీజ్, కిష్టయ్య, శ్రీరామ్‌మూర్తి పాల్గొన్నారు.

## కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు: ఎమ్మెల్యే

**ఖానాపురం, జూన్ 20, ప్రభాతవార్త**



దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం మండల విద్యాశాఖ వారి ఆధ్వర్యంలో మన ఊరు మన బడి ప్రణాళికలో 43లక్షల నిధులతో కొత్తూరు గ్రామంలో నిర్మించిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ప్రారంభించారు. డిజిటల్ తరగతులను ప్రారంభించి విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను పంపిణి చేశారు. ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా మొదటి విడుతలో భాగంగా 103 ప్రభుత్వ పాఠశాలలను మౌళిక వసతులతో పాటు డైనింగ్ హాళ్లను నిర్మించి ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా నిర్మించడం జరిగిందని అన్నారు. నర్సంపేటను ఎడ్యుకేషనల్ హబ్‌గా మారుతుందని అన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా 9600 మంది నిరుపేద విద్యార్థిని విద్యార్థులు గురుకుల పాఠశాలలో విద్యనభ్యాసిస్తున్నారని అన్నారు. నర్సంపేటలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు జాతీయ స్థాయిలో ఎన్+ఏగా 2022-23వ సంవత్సరంలో గుర్తింపు రావడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి వేములపల్లి ప్రకాష్‌రావు, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ బత్తిని శ్రీనివాస్, మండల విద్యా నోడల్ ఆఫీసర్ మంగ్యతో పాటు సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సీనియర్ నాయకుడికి దొంతి పరామర్శ

**నర్సంపేట, జూన్ 20, ప్రభాతవార్త**



నర్సంపేట పట్టణ కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు ముత్తినేని వెంకన్న, రోడ్డు ప్రమాదానికి గురి అయ్యి అమృత హాస్పిటల్‌లో చికిత్స పొందుతన్నాడని ఇట్టి విషయాన్ని తెలుసుకున్న నర్సంపేట మాజీ శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి మృత హాస్పిటల్‌కి వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు పెండెం రామానంద్, నర్సంపేట పట్టణ అధ్యక్షులు బత్తిని రాజేందర్, ఓబీసీ జిల్లా అధ్యక్షులు ఓర్సు తిరుపతి, కౌన్సిలర్ ఎలకంటి విజయ్‌కుమార్, నాయకులు ములుకల సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.




## 23న నియోజకవర్గ మహాసభను విజయవంతం చేయండి



**నర్సంపేట, జూన్ 20, ప్రభాతవార్త**

ఈ నెల 23న ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి వ్యవస్థాపకులు మంద కృష్ణ ఆధ్వర్యంలో చేపట్టనున్న మహాజన సోషలిస్టు పార్టీ మహాసభను విజయవంతం చేయాలని టౌన్ మహిళా అధ్యక్షులు గుంపుల మాలతి అన్నారు. శనివారం స్థానిక నర్సంపేట నియోజకవర్గ కేంద్రంలో అంబేద్కర్ సెంటర్ వద్ద మహాజన సోషలిస్టు పార్టీ మహిళలతో కరపత్రం ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ 1994 సంవత్సరంలో పుట్టిన మాదిగ దండోరా ఉద్యమం 1999 వరకు ఉవ్వెత్తున పోరాటం చేసి వర్గీకరణ సాధించకోగా 2000 సంవత్సరంలో వర్గీకరణ సాధించుకోవడం జరిగింది. అలా సాధించుకున్న వర్గీకరణ ఫలాలు విద్యా ఉద్యోగ రంగాల్లో ఐదేళ్లపాటు అమలు జరుగే సుమారు 25వేల ఉద్యోగాలు మాదిగ, ఉపకులాలకు రావడం జరిగింది. అదకుముందు 50 ఏళ్ల కాలంలో మాదిగలకు 18వేల ఉద్యోగాలు మాత్రమే రావడం జరిగింది. వర్గీకరణ అమలైన కాలంలో 25వేల ఉద్యోగాలు రావడం జరిగింది. ఐదు సంవత్సరాలలోనే మాదిగ బిడ్డల బతుకుల్లో వెలుగు నిండాయి. ఉన్నతమైన విద్యారంగంలో విస్తృతమైన అవకాశాలు లభించాయి. ఆ ప్రభావం రాజకీయ రంగాలలో గ్రామపంచాయతీ నుండి పార్లమెంట్ వరకు అనేక రాజకీయ అవకాశాలు పెరిగాయని మాదిగల జీవితాల్లో ఇంతటి వెలుగులు నడుస్తున్న కాలంలో కొంత మంది స్వార్ధపరులు సుప్రకీం కోర్టులో 2004లో కేసులు వేయడం జరిగింది. అప్పటి నుండి ఇప్పటి వరకు 19 సంవత్సరాలుగా వర్గీకరణపై మందకృష్ణ మాదిత పోరాటం చేయడం జరుగుతోంది. జూన్ 23న నిర్వహించే మహాసభకు మహిళలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సబ్బండ వర్గాల ప్రజలంతా కూడా ఏకమైన తరళిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గంజి రమ, మహాదేవుని స్రవంతి, శారద, మల్లికాంబ, ఆరోగ్యమ్మ, విజయ, అమృత, సకిన సమ్మక్క, ఎల్లమ్మ, అశోభ, సరోజన, సహసచారి, దిడ్డి సరోజన సనాధ్య, రాజమ్మ,పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టాన్ని సమర్ధవంతంగా అమలు చేయాలి

**చెన్నారావుపేట, జూన్ 20, ప్రభాతవార్త**



సమాచార హక్కు చట్టాన్ని సమర్ధవంతంగా అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వ యంత్రాంగంపై ఉందని చట్టం పరిరక్షణ కమిటీ జిల్లా అధ్యక్షులు కాట కుమారస్వామి అన్నారు. ఈ చట్టం ప్రకారం గతంలో సర్వే నెంబర్ 792లో పహానీలో నమోదైన తగు సమాచారాన్ని ఇవ్వాల్సిందిగా ఖాదర్‌పేట గ్రామానికి చెందిన పూస సుదర్శన్ దరఖాస్తు చేసుకోవడం జరిగిందన్నారు. అట్టి దరఖాస్తుకు సమాచారం ఇవ్వడంలో జాప్యం జరిగిందన్నారు. దీనిపై ఇప్పటికే డివిజన్,జిల్లా స్థాయిలో ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. ఈ మేరకు మంగళవారం కమిటీ సభ్యులు సందర్శించి అట్టి సమాచార హక్కు చట్టంపై అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దరఖాస్తులో అడిగినటువంటి సమాచారాన్ని ఇవ్వాల్సిన బాధ్యత స్థానిక అధికారులదన్నారు. సమాచారాన్ని ఇవ్వకా జాప్యం చేస్తే చట్టాన్ని ఉల్లఘించడమే అన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఆ చట్టాన్ని మరింత పటిష్టం అయ్యేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి పూర్ణకుమార్, యూత్ అధ్యక్షులు సాదబోయిన రాజు, కూస సుదర్శన్, దొంతరబోయిన నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# ములుగు జిల్లాలో విద్యాశాఖ పనితీరు భేష్

**ప్రభుత్వ పాఠశాలల్లో వసతుల కల్పన**
**విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించాలి**
**ప్రైవేటుకు ధీటుగా ఫలితాలు సాధిస్తున్నాం**
**ములుగు జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య**



**ములుగు, జూన్ 20, ప్రభాతవార్త :**
ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతుల కల్పనకు ప్రభుత్వం కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య అన్నారు. తెలంగాణ రాష్ట్రం దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ములుగు కలెక్టరేట్‌లో మంగళవారం విద్యా దినోత్సవం వేడుకలు జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభమై ఘనంగా జరిగాయి. జిల్లా విద్యాశాఖ అధికారి జి. పాణిని అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ క్రిష్ణ ఆదిత్యతో పాటు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ లుముఖ్య అతిథులగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలలో చిట్టచివరి విద్యార్థి వరకు నాణ్యమైన విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని ఆయన కోరారు. మన ఊరు మన బడి కింద చేపట్టిన పాఠశాలల అభివృద్ధి పనులు, తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక విద్యా రంగంలో సాధించిన విజయాలను వివరించారు. ఉపాధ్యాయుల కృషి ఫలితంగా జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలు, రెసిడెన్షియల్ గురుకుల విద్యాలయాలు, డిగ్రీ కళాశాలల్లో ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో అద్భుతమైన ఫలితాలు సాధిస్తున్నామని అన్నారు. జిల్లాలో అందుబాటులో ఉన్న వనరులను సమర్ధవంతంగా వినియోగిస్తూ విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించడం వల్లనే ఉత్తమ ఫలితాలు సాధిస్థున్నామని ఆయన పేర్కొన్నారు. తరగతి గదిలో వెనుకబడిన విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధతో బోధన చేయాలని ఆయన సూచించారు. ములుగు జిల్లాలో విద్యార్థులను ఉత్తములుగా తీర్చిదిద్దడంలో డీఈఓతో, ఎంఈఓలు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల చేస్తున్న కృషి ప్రశంసనీయమని ఆయన తెలిపారు. ఇంటర్మీడియట్, పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను సన్మానించారు. మన ఊరు మన బడిలో వసతులు కల్పనలో పూర్తి చేసుకున్న 34 స్కూల్స్‌ను విద్యా దినోత్సవం సందర్భంగా ప్రారంభించుకున్నామని ఆయన అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఉచితంగా యూనిఫాం, పుస్తకాలు, నోట్ పుస్తకాలు, పౌష్టికాహారం అందిస్తున్నామని ఆయన వివరించారు. గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ మాట్లాడుతూ పాఠశాలల్లో వసతుల కల్పనలో 2014 నాటికి నేటి పరిస్థితులకు పోలిక లేదని అన్నారు. తల్లిదండ్రులు మనకు జన్మనిస్తే గురువులు బాహ్య ప్రపంచంలో ఎలా బ్రతకాలో పాఠశాల రూపంలో మనకు బోధిస్తారని తెలిపారు. ఈ రోజు మేము ఈ స్థాయిలో ఉన్నామంటే మా గురువులు మాకు నేర్పించిన విద్య వల్లనే ఇక్కడ కూర్చున్నామని పేర్కొన్నారు. కాగా ఉత్తమ ఉపాధ్యాయులను, ప్రధానోపాధ్యాయులను, ఎస్ఎంసీ చైర్మన్‌లను కలెక్టర్ చేతుల మీదుగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రజనీలత, డిఐఓ వెంకటేశ్వర్లు, డీఈఓ జి. పాణిని, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ లక్ష్మణ్, క్వాలిటి కో ఆర్డినేటర్ బద్దం సుదర్శన్ రెడ్డి, కో ఆర్డినేటర్లు అర్శం రాజు, సాంబయ్య, జిల్లా సైన్స్ అధికారి అప్పని జయదేవ్, ఏటూరునాగారం ఎంఈఓ సురేందర్, ములుగు ఎంఈఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మంగపేట కళాశాలకు ఉత్తమ ప్రిన్సిపాల్ అవార్డు



**మంగపేట జూన్20, ప్రభాతవార్త**
విధ్యారంగంలో తనదైన శైలిలో విధులు నిర్వహిస్తూ మంగపేట మండలంలోని పలువురి ప్రశంసలు అందుకున్న ఎక్కడి సరోజినీ శేషారెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రధానా చార్యులు గుళ్ళ వెంకటయ్య కృషిని ప్రభుత్వం గుర్తించి తెలంగాణా ఆవిరా ్భవ దశాబ్ధి ఉత్సవాల్లో బాగంగా మంగళవారం ములుగు జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ కృష్ణ ఆధిత్య చేతుల మీదుగా జిల్లా ఉత్తమ ప్రిన్సిపాల్ అవార్డును వెంకటయ్యకు అందించారు.

2017లో మంగపేట ప్రభుత్వం జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా విధుల్లో చేరిన నాటి నుండి నేటి వరకు నిరంతరం కళాశాల అభివృద్ధికి విధ్యార్ధుల ప్రగతికి కృషి చేస్తున్నారు. కళాశాలలో వసతులు కల్పించడానికి అశేషకృషి చేశారు. విధ్యార్ధుల సౌకర్యంగా చదువు కోవడానికి అవసరమైన డ్యూయల్ డెస్క్ బెంచీలు, డిజిటల్ తరగతుల గదుల కోసం అధునాతన ప్రొజెక్టర్, మినరల్ వాటర్ ప్లాంట్, ఆంగ్ల మాధ్యమంలో బోధన, కళాశాల చుట్టు ప్రహరీ, కళాశాల వరకు సీసీ రోడ్డు అభివృద్ధి పనులను సంబందిత అధికారుల సహాకారంతో సాధించారు. విధ్యా భోధనపై ప్రత్యేక దృష్టి సారించి అధ్యాపకులను ప్రోత్సహిస్తూ జిల్లా స్థాయిలో అధ్భుత ఫలితాలను సాధించారు. గత 5సంవత్సరాల ఫలితాలే అందుకు నిదర్శనంగా నిలుస్తున్నాయి. 2022-23విధ్యా సంవత్సరం ఫలితాల్లో కళాశాల విధ్యార్ధిని బి.మరియ జిల్లా ప్రధమ ర్యాంకు పొందిన విషయం తెలిసిందే పలు కార్పోరేట్, ప్రభుత్వ, గురుకుల కళాశాలల నుండి తీవ్రమైన పోటీ ఉన్నప్పటికీ నానాటి కళాశాలలో అడ్మీషన్ల సంఖ్య పెంచారు. వృత్తి మీద వె ంకటయ్యకు ఉన్న ప్రేమ నిబద్ధతను గుర్తించిన ప్రభుత్వం తెలంగాణా అవతరణ దశాబ్ధి ఉత్సవాల్లో బాగంగా ఉత్తమ ప్రిన్సిపాల్‌గా గుర్తించి ప్రశంసా పత్రం జ్ఞాపిక, అందించి శాలువాతో కలెక్టర్ సన్మానించారు.

## అటవీశాఖాధికారిని సన్మానించిన ఎమ్మెల్యే



**నర్సంపేట, జూన్ 20, ప్రభాతవార్త**
పాఖాల అభయారణ్యంలో తెలంగాణ దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా నర్సంపేట ఫారెస్ట్ రేంజ్ అధికారి బి.రమేష్‌ను హరితోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి, డీఎఫ్‌వో నాగభూషణం పాల్గొని సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పాఖాల బయోడైవర్సిటి పార్క్ డెవలప్మెంట్, హరితహారంలో భాగంగా పాఖల అటవిలో కొన్ని వేల మొక్కలు నాటించడం, పర్యావరణ పరిరక్షణ కొరకు స్కూల్ విద్యార్థులకు డివిజన్ వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు, వ్యాసరచన పోటీలు, క్విజ్, ఎలాక్యూషన్, డ్రాయింగ్ పోటీలు నిర్వహించడం ఇలా ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తూ ఫారెస్ట నర్సరీలను పర్యవేక్షించి సంరక్షించడం అడవీని సంరక్షిస్తూన్న ఎఫ్ఆర్‌వో బల్లిడి రమేష్ అభినందనీయుడని అన్నారు. ఇలాంటి అధికారులను మనం సన్మానించుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఉత్తమ సేవలు అందించిన ఎఫ్ఆర్‌వో రమేష ను శాలువాతో ఘనంగా సత్కరించారు. జడ్పిఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న, ఆర్‌డీవో శ్రీనివాసులు, ఏసిపి సంపత్‌రావు, ఎంపిపి ప్రకాష్‌రావు, జడ్పిటిసిలు సర్పంచ్‌లు, ఇతర ప్రజాప్రతినిధులు, ఫారెస్ట్ అధికారులు, సిబ్బంది, మండల ప్రజలు స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ముదిరాజ్‌ల హక్కుల సాధన కోసం ఉద్యమించాలి



**దుగ్గొండి, జూన్ 20, ప్రభాతవార్త**
ముదిరాజ్ హక్కుల సాధన కోసం ప్రతి ఒక్కరు చేయి చేయి కలిపి నిరంతరం కృషి చేయాలని వరంగల్ జిల్లా ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు పొన్నం మొగిళి, ముదిరాజ్ ఎన్ఆర్ఐ సెల్‌రాష్ట్ర కన్వీనర్ శానబోయిన రాజ్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం ముదిరాజ్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ గ్రామాన ముదిరాజ్‌లను భలోపేతం చేసేవిధంగా ప్రతి ఒక్కరు పాటుపడాలన్నారు. ఈ నెల 23 నుండి 28 వరకు ముదిరాజ్ కమిటీలను వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ ప్రధాన కార్యదర్శి పల్లె రమేష్, ఉపాధ్యక్షులు ముత్యాల స్వామి, జెట్టబోయిన ప్రభాకర్, మంద బిక్షపతి, ఈర్ల నరేష్, ఈర్ల రమేష్, కీసరి మొగిళి, రవి, మంద రాజు, పెసరు గంగాధర్, నర్సయ్య, వరగంటి తిరుపతి, సాంబయ్య, బూసాని నారాయణ, దండు నర్సయ్య, గొర్రె కొమ్మాలు తదితరులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## ప్రభుత్వ కళాశాలల్లోనే నాణ్యమైన విద్య



**మంగపేట జూన్20, ప్రభాతవార్త**
తెలంగాణా రాష్ట్రంలో జరుగుతున్న రాష్ట్ర అవతరణ ఉత్సవాల్లో బాగంగా మంగపేట మండల కేంద్రంలో ఎక్కటి సరోజినీ శేషారెడ్డి ప్రభుత్వం జూనియర్ కళాశాలలో విధ్యా ధినోత్సవాన్ని మంగళవారం ఘన ంగా జరుపుకున్నారు. కళాశాల ప్రొన్సిపాల్ గుళ్ళ వెంకటయ్య ఆధ్వర్యంలో జరిగింది. ముందుగా తెలంగాణా సెంటర్ వరకు విధ్యార్ధులతో ర్యాలీ నిర్వహించారు. కళాశాలలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం వెంకటయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలలో చదువుతున్న విధ్యార్ధులకు అపార అనుభవం గల అధ్యాపకులు ఉంటారని వారితో నాణ్యమైన విధ్యను అందిస్తారన్నారు. ఈసమావేశంలో మార్చి 2023లో జరిగిన ఇంటర్ పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన విధ్యార్ధులు జి.హేమలత, డి.మానస, కే.రూపకళ, జి.నీలిమలను ప్రశంశా పత్రాలు శాలువాలతో సన్మానించారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన జి. అఖిల, ఎండీ రోషన్ షఫ్రీన్, వి.శరణ్య, బి.అపర్ణ, ఎస్‌కే పర్వీన్‌లకు ప్రశంసా పత్రాలను అందించారు. ఉత్సవాల్లో బాగంగా నిర్వహించిన క్రీడా సాంసృతిక పోటీల్లో గెలుపొందిన విజేతలకు ప్రశంసా పత్రాలను అందించారు. ఈకార్యక్రమంలో అధ్యాపక బృంధం రేణుకా దేవి, జ్యోతిర్మయి, సంతోష్‌కుమార్, లక్ష్మణ్, అనీల్‌కుమార్, రవిందర్ నాయక్, శ్రీనివాస్, చిరంజీవి, కురుమెళ్ళ శ్యామ్‌కుమార్ తదితరులు పాల్గోన్నారు.

**జిల్లా ప్రధమ ర్యాంకర్‌కు అవార్డు.**
మార్చి 2023లో 1000మార్కులకు గాను 982మార్కులు సాధించిన ములుగు జిల్లా స్థాయిలో ప్రధమ ర్యాంకు సాధించిన ఎక్కటి సరోజినీ శేషారెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్ధిని బండారి మరియను కూడా తెలంగాణా దశాబ్ధి ఉత్సవాల్లో బాగంగా ములుగు జిల్లా కేంద్రంలో జిల్లా కలెక్టర్ కృష్ణ ఆధిత్య చేతుల మీదుగా శాలువాతో సన్మానించి, జ్ఞాపిక, ప్రశంసా పత్రంతో సన్మానించారు. ప్రిన్సిపాల్ గూళ్ళ వెంకటయ్యని, విధ్యార్ధిని జిల్లా స్థాయి అవార్డులు రావడం పట్ల అధ్యాపక బృంధం, కళాశాల సిబ్బంది, మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## ఉత్సాహంగా విద్యా దినోత్సవ వేడుకలు



**ఏటూర్‌నాగారం, జూన్ 20, ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మంగళ వారం స్థానిక ప్రభుత్వ విద్యా సంస్థలలో విద్యా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సందర్భంగా ప్రభుత్వ విద్యా సంస్థలలో మౌలిక వసతులపై అవగాహన ర్యాలీ ఆయా పాఠశాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ఎంఈపీ ఎస్. నార్త్ పాఠశాలలో హెచ్ఎం. రాజు మరియు పాఠశాల మేనేజ్మెంట్ చైర్మన్ రాజేష్ మరియు ఉపాధ్యాయుల బృంధం విద్యా ర్థులచే ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు పది సంవత్సరాల విద్యా ప్రగతి, ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు, మన ఊరు -మన బడి పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల అభివృద్ధిని తెలియజేస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఉప సర్పంచ్ కర్ల అరుణ, పాఠశాల మేనేజ్మెంట్ చైర్మన్ లొటపిటల రాజేష్ చేతల మీదుగా విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్య క్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు జయ, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు సంసిద్ధంగా ఉండాలి



ప్రభాతవార్త- హన్మకొండ:

అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు సంసిద్ధంగా ఉండాలని సీపీ ఎవి రంగనాథ్ ఆదేశించారు. మంగళవారం నాడు కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నందు సీపీ ఎవి రంగనథ్, హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయకల్, వరంగల్ కలెక్టర్ ప్రావీణ్య మున్సిపల్ కమీషనర్ రిజ్వాన్‌బాషాతో కలిసి ఎన్నికల నిర్వాహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ రాష్ట్రంలో రాబోయే అసెంబ్లీ ఎన్నికల నిర్వాహణకు సన్నద్ధ కార్యక్రమాలను పర్యవేక్షించేందుకు భారత ఎన్నికల కమీషన్ జూన్ 23న ప్రత్యకత సమావేశం నిర్వహిస్తుందని, నియోజకవర్గాలకు సంబంధించిన పూర్తి సంపూర్ణ సమాచారంతో సిద్ధం కావాలని అన్నారు. అక్టోబర్ 1 నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించేలా పకడ్బందీగా రెండో విడత ఓటర్ జాబితా రూపకల్పన కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ వరంగల్ అదనపు కలెక్టర్లు, సంధ్యారాణి, అశ్విని తానాజీ, పరకాల ఆర్డీవో, రాము, ఎన్ని సూపరిడెంట్ జ్యోతి వరలక్ష్మి, తహసీల్దార్లు, రాజకుమార్, కిరణ్‌కుమార్, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యతోనే మనం అభివృద్ధి సాధించగలం

### ప్రైవేట్‌కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్ జరగాలి

### కలెక్టర్ ఎస్.కృష్ణ అదిత్య



గోవిందరావుపేట ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మంగళవారం మండలంలో నిదుపిల్లగూడెంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో, గోవిందరావుపేట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మన ఊరు మన బడిలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ ఎస్.కృష్ణఅదిత్య, ఎంపీపీ శ్రీనివాస్‌రెడ్డి, జెడ్పీటిసి హరిబాబుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎస్.కృష్ణ అదిత్య మాట్లాడుతూ.. దుంపిల్లగూడెంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలోని ఆవరణంలో ప్రాథమిక పాఠశాల ఇంగ్లీష్ మీడియం అదనపు తరగతి గది, విద్యార్థులు కలిసి భోజనం చేసేందుకు డైనింగ్ హాల్, విద్యాబోధనకై స్మార్ట్ టీవీ 82 ఎల్ఈడీ స్క్రీన్ ను 89 లక్షల వ్యయంతో మన ఊరు మన బడి కింద అభివృద్ధి చేశామని అన్నారు. గోవిందరావుపేట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో డైనింగ్ హాల్, మూడు డిజిటల్ తరగతి గదులను ప్రారంభించుకున్నామని అన్నారు. ఇందులో భాగంగా జిల్లాలో 23,500 విద్యార్థిని, విద్యార్థులకు యూనిఫామ్‌లు అందిస్తున్నామని అన్నారు. అదేవిధంగా 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు ప్రింటెడ్ వర్క్ బుక్స్, 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు 100 శాతం టెక్స్ట్ బుక్స్ రాష్ట్ర ప్రభుత్వం తరపున వచ్చాయని విద్యార్థులకు అంధిస్తున్నామని అన్నారు. జిల్లాలో 370 పాఠశాలలకు ఫస్ట్ పేజ్‌లో 125 పాఠశాలలో అభివృద్ధి పనులు చేపట్టి ప్రారంభించుకుంటున్నామని ఆయన పేర్కొన్నారు. ఇందుకు గాను 50 కోట్లు నిధులు విడుదల చేయడం జరిగిందని అన్నారు. త్రాగునీరు, ప్రహరీ గోడ, విద్యుత్ లైట్లు, గ్రీన్ బోర్డులు, మేజర్, మైనర్ రిపేర్ పనులు, డిజిటల్ తరగతులు, ప్రతి తరగతి గదిలో ఫానన్స్ లైటింగ్, విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఆధునిక టాయిలెట్ల నిర్మాణం, పాఠశాలకు పెయింటింగ్, కిచెణ్ షెడ్ నిర్మాణం, విద్యార్థులకు ఉపాధ్యాయులకు అవసరమైన ఫర్నిచర్ ఏర్పాటు మొదలగు పనులు పూర్తి చేశామని కలెక్టర్ తెలిపారు.

పాఠశాలల్లో ఉన్నత తరగతుల్లో చదివి విద్యార్థులకు విషయ పరిజ్ఞానం సులువుగా అందాలనే ఉద్దేశంతో డిజిటల్ తరగతులను ప్రారంభిస్తున్నామని, హైదరాబాద్, వరంగల్ స్థాయిలో విద్యా వ్యవస్థ బలోపేతం దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తుందని అన్నారు. ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా సర్వంగా సుందరంగా తీర్చిదిద్దిన ప్రభుత్వ పాఠశాలలను సంరక్షించాల్సిన బాధ్యత విద్యార్థులు, గ్రామస్తులపై ఉందని, ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం నుంచి ఉదయం రాగిజావ అందించే కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రారంభిస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులకు యూనిఫార్మ్, నోట్, టెక్స్ట్ బుక్‌సలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్, డీఆర్డిఒ నాగ పద్మజ, డిఈ ఓ.పానిని, ట్రైబల్ వెల్ఫేర్ ఈఈ హేమలత, వైస్ ఎంపీపీ స్వప్న లక్ష్మారెడ్డి, కో ఆప్షన్ మెంబర్ బాబర్, దుంపెల్లి గూడెం సర్పంచ్ వాణిరాజు, గోవిందారావుపేట సర్పంచ్ లక్ష్మి, తహసీల్దార్ రాజ్‌కుమార్, ఎంపీడీఓ ప్రవీణ్, ప్రధానోపాధ్యాయులు కాంతారావు, అనమెరి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## డివిజన్లో ఘనంగా విద్యా దినోత్సవ వేడుకలు

ప్రభాతవార్త–పోచమ్మమైదాన్:

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం 24వ డివిజన్లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మట్టెవాడలో విద్యా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.పూసరం అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా స్థానిక కార్పొరేటర్ ఆకుతోట రామతేజశ్విని శిరీష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుమారు 280 మంది విద్యార్థులతో చదువుపై అవగాహన ర్యాలీ నిర్వహించిన అనంతరం జాతీయ పతాకావిష్కరణ చేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టినటువంటి రాగాజావ పథకాన్ని అలాగే 8, 9, 10 తరగతుల విద్యార్థులకు ఐఎఫ్‌పి పానల్ డిజిటల్ క్లాస్ రూమ్‌లో స్థానిక కార్పొరేటర్ చేతుల మీదుగా ప్రారంభించి విద్యతో విద్యార్థులు మంచి ప్రగతిని సాదించవచ్చునని వివరిస్తూ విద్యార్థులు పాఠశాల ప్రదాన ద్వారం ముందు ప్లాష్ మాబ్ చేపట్టారు. కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, ఉచిత యూనిఫామ్స్, ఉచిత నోట్ బుక్స్ లు, విద్యార్థులకు అందించడంతో పాటు 9.5 జిపిఏ సాధించిన ముగ్గురు విద్యార్థులకు నగదు పురస్కారం క్లాస్ టీచర్ డి.కిరణ్, వి.కిరణ్ నగర మాజీ మేయర్ గుండా ప్రకాస్ రావు చేతుల మీదుగా ఒక్కొక్కరికి 500 చొప్పున అందించారు. ఈ కార్యక్రమంలో కొండూరు శివప్రసాద్, రవ్వ గీత, వీర మల్లయ్య, ఎస్ఎంసి చైర్మన్ ఏ రమేష్, సభ్యులు బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు వందికొండ శివరాజ్, ఉపాధ్యాయులు శ్రీనివాస్ రావు, అనిత, రమేష్, ప్రభాకర్, పిఈటి యాస్మిన్, శివకుమార్, ఎం.శివకుమార్, శ్రీధర్, విజికె మూర్తి, విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.





# నగరంపల్లిలో మట్టి స్మగ్లర్...!

### అక్రమ మట్టి తవ్వకాలతో ప్రమాదకరంగా చెరువులు, కుంటలు

### జేసిబిలతో అధిక లోతులో మట్టి పూడికలు

### పట్టింపు లేనట్లుగానే ఐబి, రెవెన్యూ అధికారులు

### అధికారులంతా తనవాళ్లేనంటు స్మగ్లర్ ధీమా..



గణపురం, జూన్ 20, ప్రభాతవార్త

గణపురం మండలం నగరంపల్లి గ్రామంలో మట్టి మాఫియా స్మగ్లర్ ఇష్టారాజ్యంగా మట్టి తవ్వకాలు చేపడుతున్నాడు. నగరంపల్లి, ధర్మరావుపేట గ్రామాలలోని చెరువు, కుంటలలో అక్రమంగా మట్టి తవ్వకాలు చేపట్టడంతో గ్రామాలలోని చెరువులు, కుంటలు ప్రమాదకరంగా మారాయి. అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో మట్టి మాఫియాలకు పాల్పడే వ్యక్తులు జేసిబిలతో అధిక లోతులో మట్టి తవ్వకాలు చేపట్టడంతో చెరువులు, కుంటలు ప్రమాదకరంగా కనిపిస్తున్నాయి. చెరువులోకి ఎవరైనా వ్యక్తులు, మత్స్యకారులు చేపల వేటకు దిగినట్లయితే ప్రాణాలు పోయే స్థితిలో మట్టి పూడికలు తీశారు. ధర్మరావుపేట, నగరంపల్లి గ్రామాలలో నగరంపల్లి గ్రామానికి చెందిన ఒక వ్యక్తి జేసిబితో పగలు రాత్రి తేడా లేకుండా మట్టి తవ్వకాలు చేసి అమ్ముకోవడంతో కుంటలు ప్రమాదకర స్థితికి చేరాయి. అతనికి నచ్చిన ట్రాక్టర్లు నడవాలని అతడికి ఎదురుగా మాట్లాడితే తన ట్రాక్టర్ నడవనీయకుండా చేస్తున్నారని ట్రాక్టర్ డ్రైవర్లు వాపోతున్నారు. గ్రామాలలోని ప్రజలు పలుమార్లు ఐబి, రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని, ఎవరైనా ప్రశ్నిస్తే అధికారులు అంతా తనవాళ్లే అంటూ కనుసన్నల్లోనే మట్టి తవ్వకాలు చేపడుతున్నారని గ్రామాల ప్రజలు తెలుపుతున్నారు. ఇప్పటికైనా ఐబి, రెవెన్యూ అధికారులు, జిల్లా కలెక్టర్ స్పందించి అక్కడ మట్టి తవ్వకాలు చేపడుతున్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## ప్రభుత్వ ఎస్సీ బాలుర వసతి గృహంలో దరఖాస్తుల ఆహ్వానం

నర్సంపేట, జూన్ 19, ప్రభాతవార్త

ప్రభుత్వ ఎస్సీ, బాలుర వసతి గృహంలో నర్సంపేట 3వ తరగతి నుండి 10వ తరగతుల్లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు వసతి గృహ సంక్షేమాధికారి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వసతి గృహములో ఎస్సీ కోటా నందు 75, ఎస్టీ కోట నందు 6, బీసీ కోట నందు 12, ఓసీ కోటా నందు 2, మైనార్టీ కోట నందు 3, హెచ్‌సీ కోట నందు 2 ఖాళీలు కలవని ఈ వసతి గృహములో విద్యార్థులకు ఉచిత ప్రవేశం కల్పిస్తూ ఈ వసతి గృహములో చేరిన విద్యార్థులకు ఉచితముగా నోట్‌పుస్తకాలు, బెడ్‌షీట్స్, కార్పెట్స్, రగ్గులు, స్వెటర్స్, ప్లేట్స్, గ్లాసులు, స్కూల్ షూస్, నాలుగు జతల బట్టలు, నెలవారి హెయిర్ కటింగ్ చార్జీస్ 62 అందించడంతో పాటు విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించనున్నట్లు అర్హులైన అభ్యర్థులు ఆధార్‌కార్డు, కులము, నివాసము, ఆదాయము, స్కూల్ బోనోఫైడ్ సర్టిఫికేట్, విద్యార్థి ఫోటోతో సంప్రదించాలని కోరారు.

## పుట్టినరోజు సందర్భంగా అన్నదానం

మహబూబాబాద్ నెహ్రూసెంటర్, జూన్20, ప్రభాతవార్త

పట్టణంలోని తిరుక్కొవల్లూరు సుధీర్‌శ్వేత దంపతుల కుమారుడు తిరుక్కొవల్లూరు శ్రేయస్ పుట్టిన రోజు సందర్భంగా ఏరియా ఆసుపత్రిలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ప్రతి ఒక్కరు పుట్టినరోజుల సందర్భంగా సేవా కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. అనేక మంది నిరుపేదలు భోజనం దొరుకక అవస్థలు పడుతున్నారని వారికి ఒక పూట కడుపునిండ భోజనం పెట్టడం సంతోషకరం ఉందని వారు అన్నారు. 400మందికి పైగా అన్నదానం నిర్వహించారు.



# అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు ప్రారంభం



**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:**
అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా 21వ తేది బుధవారం హన్మకొండలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ మైదానంలో ఉదయం 7గంటల నుండి 9గంటల వికాస తరంగిణి, హన్మకొండ, వరంగల్ ఆధ్వర్యంలో యోగా దినోత్సవ వేడుకలు జరుపబడునని సోమవారం ఐఎంఏ హాల్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో నిర్వాహకులు తెలిపారు. ఈ వేడుకులు ముఖ్య అతిథిగా ప్రభుత్వ చీఫ్‌విప్ పశ్చిమ ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్, వరంగల్ పోలీస్ కమీషనర్ ఏ.విరంగనాథ్, ఐపీఎస్, అమెరికా వికాస తరంగిణి ప్రెసిడెంట్ శ్రీకృష్ణకాంత్ పాల్గొంటారని తెలిపారు. వేడుకలలో భాగంగా ఎమ్మెల్యే విద్యార్థినీ విద్యార్థులు, ఆధ్యాత్మిక వేత్తలు, మహిళలు, ఉద్యోగస్తులు, యోగా సాధకులు తతితరులందరికి పోశాల శ్రీనివాస్ యోగా గురువుచే మొదట కొన్ని వ్యాయామాలు తదుపరి వివిధ ఆసనాలతో పాటు ప్రాణామాయ ప్రక్రియలు చేయించబడును. అనంతరం విచ్చేసిన అధితులకు యోగా గురువులందరికి ఆత్మీయ సన్మాన కార్యక్రమం ఉంటుందని ఈ కార్యక్రమంలో యోగా సాధకులు, విద్యార్థినీ, విద్యార్థులు, ఉద్యోగస్తులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా వికాస తరంగిణి, హన్మకొండ వరంగల్ అధ్యక్షుడు డాక్టర్ బచ్చు రాధకృష్ణ, విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్వర్ణామృతప్రాశన, రామానుజవాణి, ఆరోగ్య వికాస స్టాల్స్ ఏర్పాటు చేయడం జరిగిందని పాల్గొన్న వారు ఈ స్టాల్స్ను కూడా సందర్శించగలరి ముఖ్యంగా కార్యక్రమంలో పాల్గొన్న సాధకులు తెలుపు రంగు వస్త్రదారణలో రాగలరని ఈ సందర్భంగా మనవి చేశారు. ఈ కార్యక్రమంలో వికాస తరంగిణి అధ్యక్షులు బచ్చు రాధక్రిష్ణ, వైస్ ప్రెసిడెంట్ చాడ సుభాష్‌రెడ్డి, సెక్రటరీ పాకాల దయాకర్‌రెడ్డి, వికాస తరంగిణి కార్యకర్తలు పాకాల తనూజ, వి. ఉమాదేవి, తిరుమల్‌రావు, పోశాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ వార్త

## హరితహారంతో పర్యావరణ పరిరక్షణ



**వరంగల్ జూన్20 ప్రభాతవార్త:**
తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఏ.వి.వి కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కొడిమాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో తెలంగాణకు హరితహారం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అయిన మాట్లాడుతూ పచ్చని చెట్లతో పర్యావరణ పరిరక్షణ జరుగుతుందని, గ్లోబల్ వార్మింగ్ ఎన్నో ప్రకృతి వైపత్తి వైపరీత్యాల నుండి మనల్ని కాపాడుతుందని కావున ప్రతి ఒక్కరు ఈ వర్షాకాలంలో రెండు మొక్కలు నాటి పకృతి ప్రేమికులుగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏవివి సంఘం శాశ్వత సభ్యుడు చందా శ్రీకాంత్ గారు విశ్రాంత ప్రధా నోపాధ్యాయుడు వాసుదేవులు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.బుజేందర్ రెడ్డి, డాక్టర్ అని, గోపి, సంజీవ, నవీన్, వీరేశలింగం, భాస్కర్ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## పి.హెచ్.డి పట్టా పొందిన సిహెచ్ ప్రశాంత్ రావు

**వరంగల్ జూన్20 ప్రభాతవార్త:**



వాగ్దేవి కళాశాలలో వ్యాపార విభాగంలో అధ్యాపకునిగా పని చేస్తున్న సిహెచ్ ప్రశాంత్ రావు కెరియర్ పాయింట్ యూనివర్సిటీ నుండి పిహెచ్ డి పట్టా పొందారు. ఈ వాల్యుయేషన్ ఆఫ్ ఇండియన్ కాపిటల్ మార్కెట్ అండ్ ఇట్స్ ఎన్ఫ్లుయేన్స్ అన్ ఎకానామిక్ గ్రోత్ ఎస్టడీ అన్ సెలక్టెడ్ ఇన్వెస్ట్మెంట్ ఎవన్యూస్ అనే అంశం పై వాణిజ్య నిర్వహణ విభాగంలో చేసిన పరిశోధనకు డాక్టరేట్ లభించినట్లు వివరించారు. డాక్టరేట్ పట్టా పొందిన సందర్బంగా ప్రశాంత్ రావుకు కళాశాల సెక్రెటరీ దేవేందర్ రెడ్డి, ప్రిన్సిపల్ శేషాచలం, హెచ్ ఓడి మహేందర్ కుమార్ తదితరులు అభినందించారు.

## నాకు సైకిల్ ఇప్పించండి సారు

### ఎమ్మెల్యేను వేడుకొన్న భాధితుడు

**ఎల్కతుర్తి జూన్20 ప్రభాతవార్త:**




మండల కేంద్రంలో కాకతీయ వన విహార్ లో జరిగిన దజాశబ్ది ఉత్సవాల్లో పాల్గొన్న హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్ కమార్ సమావేశం ముగిసిన అనంతరం భాజి రావు 50 అనే వికలాంగుడు మూడు చక్రాల బండి కావాలని ఎమ్మెల్యేను నిలదీశారు 50 శాతం ఉన్న వికలాంగులకు ఇచ్చి 90 శాతం ఉన్న నాకు ఎందుకు ఇవ్వడం లేదని అధికారుల ముందు పట్టు పట్టగా రెండురోజుల తరువాత కలువు అని సంబంధిత అధికారుల ముందు పట్టు పట్టగా రెండు రోజుల తరువాత కలువు అని సంబంధిత అధికారులకు విషయాన్ని తెలుపుతానని అన్నట్లు వికలాంగుడు భాజీ రావు మీడియాకు తెలిపాడు.

### నర్సంపేట వ్యక్తికి

## అమెరికాలో అరుదైన గౌరవం

**నర్సంపేట, జూన్ 20, ప్రభాతవార్త**
నర్సంపేటకు చెందిన వ్యక్తి ఎన్ఆర్ఐకి పిన్నా భాస్కర్‌కు అరుదైన అవకాశం లభించిందని అమెరికాలో వైట్ హౌజ్‌ను ప్రధాని మోది సందర్శన సందర్భంగా ప్రధానిని ఆహ్వానించే అరుదైన అవకాశం నర్సంపేటకు చెందిన పిన్నా భాస్కర్‌కు దక్కింది. పిన్నా భాస్కర్ బిఆర్ఎస్ ఎన్ఆర్ఐ విభాగంలో చురుకైన పాత్ర పోషిస్తున్నారన్నారు. బిఆర్ఎస్‌కు సంబంధించిన పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నారన్నారు. మంత్రి కేటిఆర్‌తో పాటు పలువురు మంత్రులకు, ఎమ్మెల్యేలకు సుపరిచితుడు తనకు ఈ అవకాశం దక్కడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేస్తున్నారు.

### తెలంగాణ దశాబ్ది

## ఉత్సవాల సందర్బంగా వేడుకలు



**కమలాపూర్ జూన్20 ప్రభాతవార్త:**
తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సందర్బంగా కమలాపూర్ మండలం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళశాలలో నిర్వహించిన వేడుకలకు ప్రిన్సిపల్ డి.సంపత్ కుమార్ జాతీయ పతాక ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ గత పది సంవత్సరాలలో తెంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత ప్రవేశాలు, ఉచిత పాఠ్య పుస్తకాల పంపిణీ, ఆరో ప్లాంట్ ఏర్పాటు, ప్రభుత్వ కళాశాలకు శాశ్వత భవనాల నిర్మాణం గురించి విద్యార్థులకు వివరించడమే కాకుండా ప్రభుత్వం కల్పించిన ఈ సదుపాయాలను విద్యార్థుఉలు సద్వినియోగం చేసుకొని విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గత సంవత్సరం వార్షిక పరీక్షలలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను సత్కరించడమే కాకుండా సాంస్కృతిక కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు బహుమతి ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అఫీసర్ జె.రాజ్ కుమార్, అధ్యాపకులు సురేష్ బాబు, రామ్ దాస్, కుమారస్వామి, శోభా దేవి, యామిన మరియు అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

## అదును దాటలేదు.. ఆందోళన వద్దు..

**కురవి, జూన్20, ప్రభాతవార్త**
ఈ యెడాది ఇంకా అదును దాటలేదని వర్షాలు రావడం లేదని రైతులు ఎవరు కూడా ఆందోళన చెందవద్దని ఎవో మంజుఖాన్, ఎఈవో పున్నమిలు అన్నారు. మంగళవారం వారు మాట్లాడుతూ.. కేరళను జూన్ 1వ తేదీన తాకవలసిన ఋతుపవనాలు ఈ సారి 8వ తేదీన తాకాయని ఈ సమయంలో గుజరాత్ తీరంలో ఏర్పడిన తుఫానుల వలన మన రాష్ట్రంలోకి ఇప్పటి వరకు ఋతుపవనాలు ప్రవేశించలేదని రానున్న రెండు,మూడు రోజుల్లో వర్షాలు పడుతాయని వాతావరణ శాఖ తెలియజేస్తుందని తెలిపారు. వివిధ పంటలను విత్తుకోవడానికి సమయం ఇంకా దాటిపోలేదని కావున రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. నార్లు పోసుకునే వారు స్వల్పకాలిక వరి రకాలను ఎంచుకోవాలన్నారు. జూలై 20వరకు పత్తి విత్తుకోవచ్చన్నారు. పత్తిలో అంతరపంటలను వేసుకోవచ్చన్నారు. జూలై 15వరకు మొక్కజొన్నను విత్తుకోవచ్చన్నారు. పెసర, మినుము జూలై 15వరకు విత్తుకోవచ్చన్నారు. సరైన మొక్కల సంఖ్యను పాటించడం ద్వారా ఆశించిన దిగుబడులు పొందవచ్చన్నారు. ఆరుతడి పంటలైన ఆముదాలు, ఉలువలు జూలై 31 తర్వాత సాగుచేసుకోవచ్చని ఆందోళన పడొద్దని సూచించారు.

## ప్రజలంతా సీఎం కేసీఆర్‌కు రుణపడి ఉండాలి

### పల్లె ప్రగతి పథంలో దూసుకెళ్తున్న తెలంగాణ గ్రామాలు
### సమర్థవంతమైన పాలన బీఆర్ఎస్ తోనే సాధ్యం
### మాజి ఉపముఖ్యమంత్రి ఎమ్మెల్యే డా.టి రాజయ్య



**వేలేరు జూన్20 ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండల పార్టీ ఆధ్వర్యంలో లోక్యాతండా, గొల్లకిష్టంపల్లె, వేలేరు, శాలపల్లి, మద్దెలగూడెం, పీచర గ్రాములలో నిర్వహించిన ధశాబ్ది ఉత్సవాలకు ఘన్ పూర్ ఎంఎల్ఏ డాక్టర్ టి రాజయ్య అట్టహాసంగా ప్రారంభించారు. అనంతరం ప్రగతి నివేదన యాత్రలో భాగంగా ఆయా గ్రామాలను క్షేత్రస్థాయిలో సందర్శించి ప్రజలు సమస్యను అడిగి తెలుసుకున్నారు. వేలేరు మండలానికి 104 కోట్ల రూపాయలతో పలు అభివృద్ధి పనులను ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి ప్రారంభించిన విషయం విధితమేనని గ్రృహలక్ష్మి పథకం ద్వారా లబ్ధిదారులను పారదర్శకంగా ఎంపిక చేస్తారని, బీసిల్లోని 15 కులాలకు ఒక లక్ష రూపాయల గ్రాంటుని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో జడ్పిటిసి చాడ సరిత, సర్పంచులు ఫోరం మండల అధ్యక్షులు కాయిత మాధవ రెడ్డి, వైస్ ఎంపిపి అంగోత్ సంపత్, సర్పంచులు మురావత్ అనురాధ, సందెల పరమేశ్వరి, మోహన్, రవీందర్, అంజమ్మ, ఎంపీడీవో లక్ష్మీ ప్రసన్న, ఎంపీఓ విమల, మండల, గ్రామాల ప్రజాప్రతినిధులు, అధికారులు, మండల, మండల బారాస అధ్యక్షులు మరిజె నరతసింగరావు, గ్రామ పంచాయతీల పాలకవర్గ సభ్యులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమికోన్నత పాఠశాల ప్రారంభించిన మంత్రి

**కొడకండ్ల, జూన్ 20 ప్రభాతవార్త :**
రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకల్లో భాగంగా తెలంగాణ విద్యాదినోత్సవం సందర్భంగా మండలంలోని లక్ష్మక్కపల్లి గ్రామంలో మంగళవారం రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ప్రాథమికోన్నత పాఠశాల ప్రారంభించి విద్యాదినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం చేయనటువంటి అభివృద్ధి పనులు ఈ ప్రభుత్వంలో మన సీఎం కేసీఆర్



గ్రామంలో ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా విద్య, వైద్యం మిషన్ భగీరథ ద్వారా తాగునీటి సదుపాయాలు చేశారన్నారు. ఈ వేడుకల్లో జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య, స్థానిక సర్పంచ్ పి.శోభ సంపత్‌రావు, ఎంపీపీ జ్యోతిరవీంద్రనాయక్, జడ్పీటీసీ కెలోతు సత్తెమ్మ మండల పార్టీ అధ్యక్షుడు సింది రామోజీ, ఈజీఎస్ డైరెక్టర్ అందె యాకన్న, ఎంపీటీసీ రాంకోటి, గ్రామపార్టీ అధ్యక్షుడు కాటూరి కృష్ణమూర్తి, ఆయా శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# దేశ భవిష్యత్ తరగతి గదులలో నిర్మించబడుతుంది

**- ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య**

**స్టేషన్‌ఘన్‌పూర్, జూన్ 20 ప్రభాతవార్త :**
దేశ భవిష్యత్ తరగతి గదులలో నిర్మించబడుతుందని ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య అన్నారు. మండలంలోని ఇప్పగూడెం గ్రామంలో మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమిక విద్యాశాఖ ద్వారా మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా ఆ నిధులనుంచి రూ.8.25లక్షలతో ఇప్పగూడెం ప్రభుత్వ హైస్కూల్ నందు ఏర్పాటు చేసిన మూడు అత్యాధునిక డిజిటల్ క్లాస్ రూమ్‌లను ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం ఇప్పగూడెం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల నందు ఏర్పాటు చేసిన లైబ్రరీ కార్నర్‌ను ఎమ్మెల్యే రాజయ్య ప్రారంభించారు. ఈసందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్య వజ్రాయుధం లాంటిదని, చదువు సకల సమస్యలకు పరిష్కారం అన్నారు. మొదటిదశలో విద్యార్థుల నమోదు సంఖ్య ఎక్కువగా ఉన్న పాఠశాలలను ఎంపిక చేసుకోవడం జరిగిందన్నారు. నేటి బాలలే రేపటి భావిభారత పౌరులని ప్రభుత్వ పాఠశాలల్లో సమూలంగా సదుపాయాల కల్పనతోపాటు అభివృద్ధి చేయడానికి మన ఊరు మనబడి కార్యక్రమాన్ని సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి తనకు వచ్చిన ఐదుకోట్ల రూపాయలలో రెండున్నరకోట్లు నియోజకవర్గ అభివృద్ధికి అదేవిధగా మరో రెండున్నకోట్లు నియోజకవర్గంలోని పాఠశాలల అభివృద్ధికి ఖర్చుచేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమం



లో ఆర్డీవో కృష్ణవేణి, ఎంపీపీ కందుల రేఖ గట్టయ్య, తహసీల్దార్ పూల్‌సింగ్ చౌహాన్, ఎంపీడీవో శ్రీధర్‌స్వామి, సర్పంచ్ జక్కుల పరుశ రాములు, తాటికొండ సురేష్‌కుమార్, ఎంపీటీసీ నెలమంచ శైలజ అజయ్‌రెడ్డి, గన్ను నర్సింహులు, కోఆప్షన్ సభ్యుడు మహబూబ్‌పాషా, ఎస్ఎంసీ చైర్మన్ వరాల రాజు, జిల్లానాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నల్లనరసింహులు జయంతి, వర్ధంతిని అధికారికంగా నిర్వహించాలని వినతి

**జనగామ టౌన్, జూన్ 20 ప్రభాతవార్త :**
తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు అమరజీవి కామ్రేడ్ నల్లనరసింహులు జయంతి, వర్ధంతిలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని, అదేవిధంగా ఆయనపేరిట స్మారక భవనం నిర్మాణంకోసం స్థలం కేటాయించి భవన నిర్మాణం చేపట్టాలని చేనేత కార్మికసంఘం రాష్ట్ర అధ్యక్షుడు మంగళంపల్లి జనార్దన్ అదనపు జిల్లా కలెక్టర్ రోహిత్‌సింగ్‌కు వినతిపత్రం అందచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ



కామ్రేడ్ నల్ల నరసింహులు నాటి నిజాం నవాబు ప్రభుత్వానికి వ్యతిరేకంగా భూస్వామ్య ప్యూడల్ వ్యవస్థకు వ్యతిరేకంగా భూమికొరకు భుక్తికొరకు వెట్టిచాకిరి విముక్తికొరకు ఈ ప్రాంత ప్రజల మానప్రాణాలకు తనప్రాణాలను ఫణంగా పెట్టి పోరాడిన యోధుడని, బ్రిటీష్ ప్రభుత్వం వేసిన ఉరిశిక్ష విధించినా వెనుకడుగు వేయని యోధుడు నల్లనర్సింహులు అన్నారు. ఈ ప్రాంత ప్రజలకోసం తప్పనిసరిగా వారి స్మారక భవనం నిర్మాణం చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో బీసీ నిర్మాణ బాధ్యులు ఆదిసాయన్న, చింతకింది అరుణ, బీసీనాయులు సొప్పరి సోమయ్య, బి.వెంకటేశ్వర్లు, సిహెచ్.శంకర్ పాల్గొన్నారు.

# వనపర్తిలో జడ్పీటీసీ గుడివంశీధర్‌రెడ్డి పర్యటన



**లింగాలఘణపురం, జూన్ 20 ప్రభాతవార్త :**
లింగాలఘణపురం మండలం వనపర్తి గ్రామంలో జడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి మంగళవారం పర్యటించారు. ఈసందర్భంగా రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గ్రామంలోని గ్రంథాలయంలోని రాష్ట్ర సమగ్రాభివృద్ధి సంక్షేమంపై నూతన పుస్తక గ్యాలరీని ప్రారంభించారు. అనంతరం ఎంపీటీసీ గోలిరాజిరెడ్డి ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ పాఠశాలలో పుస్తకాలు,పెన్నులను విద్యార్థులకు పంపిణీచేశారు. అదే విధంగా తన సొంత ఖర్చులు రూ.1.80లక్షలతో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌ను గుడి వంశీధర్‌రెడ్డి ప్రారంభిచారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వర్క్స్ కమిటీ చైర్మన్ బొల్లంపల్లి నాగేందర్, స్థానిక సర్పంచ్ ఉంగరాల శ్రీధర్, ఎంపీటీసీ గోలిరాజిరెడ్డి, పాక్స్ డైరెక్టర్ గుర్రం బాలరాజు, మార్కెట్ డైరెక్టర్ ఋషిగంపల ఆంజనేయులు, జిల్లా యువ నాయకులు గోపాలదాసు ఉపేందర్, మబ్బు కరుణాకర్,పాల్గొన్నారు.

# సీఎం కేసీఆర్‌తోనే రాష్ట్రాభివృద్ధి

**- ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య**



**రఘునాథపల్లి, జూన్ 20 ప్రభాతవార్త :**
రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య 21రోజుల పాటు నిర్వహించే ప్రగతి నివేదన యాత్ర మంగళవారం మండలంలోని వెల్ది, అశ్వరావుపల్లి, కుసుంబాయితండా, వేపలగడ్డతండా, జాఫర్‌గూడెం, రఘునాథపల్లి గ్రామాలలో ఆయా గ్రామాల సర్పంచ్‌ల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పాదయాత్ర ద్వారా పర్యటించి స్థానిక ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం సర్పంచ్‌ల అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే రాజయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసీఆర్ నాయకత్వంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యదర్శులచే గ్రామ ప్రగతి నివేదికను సమావేశంలో సమర్పించారు. కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు వారాల రమేష్, మార్కెట్ వైస్‌చైర్మన్ ముసిపట్ల విజయ్, నియోజకవర్గ మహిళా ఇన్‌చార్జి మడ్లపల్లి సునీత, మండల సమన్వయ కమిటీ కోఆర్డినేటర్ నామాల బుచ్చయ్య, తిప్పారపు రమ్య, కొర్ర రాజేందర్‌నాయక్, కుర్ర కమలాకర్‌గౌడ్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

జనగామ వార్త

# విద్యాభివృద్ధికి సీఎం కేసీఆర్ కృషి

**- మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు**



**పాలకుర్తి, జూన్ 20 ప్రభాతవార్త :**
రాష్ట్రంలో విద్యాభివృద్ధికి సీఎం కేసీఆర్ అహర్నిశలు కృషి చేస్తున్నారని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. దశాబ్ది వేడుకల్లో భాగంగా తెలంగాణ విద్యాదినోత్సవం సందర్భంగా మండలకేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో మహాత్మా జ్యోతిరావుపూలే రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలలో ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మన ఊరు మనబడి ద్వారా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు నిధులు కేటాయించినట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య ఉంటుందని ఆయన అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో విద్యకు ప్రాధాన్యత ఇవ్వలేదని తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాతనే సీఎం కేసీఆర్ విద్యాభివృద్ధికి కృషి చేస్తూ అనేక నిధులు కేటాయిస్తున్నారని ఆయన చెప్పారు. పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో డిగ్రీకళాశాలను ప్రారంభించడం జరిగిందన్నారు. విద్యార్థులంతా ప్రభుత్వ పాఠశాలలో కళాశాలలో చేరాలని ఆయన సూచించారు. అదేవిధంగా మండలంలోని చెన్నూరు, కొండాపురం, గూడూరు గ్రామాలలో విద్యాదినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈవేడుకల్లో జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య, ఆయా శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, సంబధిత శాఖల అధికారులు, ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో విద్యాదినోత్సవం

**జనగామ టౌన్, జూన్ 20 ప్రభాతవార్త :**
జనగామ జిల్లాకేంద్రంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ మంజుల అధ్యక్షతన తెలంగాణ దశాబ్ధి ఉత్సవాలలో భాగంగా మంగళవారం విద్యాదినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో విద్యార్థినులు తెలంగాణ సాంస్కృతిని తెలియచేసే పాటలు పాడి నృత్యాలు చేశారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ మంజుల విద్యార్థినులనుద్దేశించి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం అవతరించిన తరువాత విద్యాపరంగా ప్రభుత్వం చేపట్టిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. విద్యార్థినులు ప్రభుత్వం కల్పించిన అన్ని అవకాశాలను ఉపయోగించుకుని భవిష్యత్‌లో మంచిస్థాయిలో స్థిరపడి రాష్ట్ర అభివృద్ధికి కృషిచేయాలని కోరారు. అదేవిధంగా కళాశాల అధ్యాపకులు విద్యార్థినులనుద్దేశించి మాట్లాడుతు విద్యార్థులు ఉన్నత చదువులు చదవి ఉన్నతస్థాయిలో రాణించాలని వారు కోరారు. దశాబ్ధి ఉత్సవాలను పురస్కరించుకుని కళాశాలో నిర్వహించిన వ్యాసరచన, ఉపన్యాస, పాటలు, డ్యాన్స్ పోటీలలో విజయం సాధించిన వారికి బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఎ.రంగమ్మ, శ్వేత, లైబ్రేరియన్ అనురాధ, సంతోషి, సునీత, మీనా, మంజుల, కృష్ణవేణి పాల్గొన్నారు.



# గ్రామపంచాయతీ నూతన భవనం ప్రారంభించిన మంత్రి



కొడకండ్ల, జూన్ 20 ప్రభాతవార్త : మండలంలోని పెద్దబాయితండాలో మంగళవారం నూతన గ్రామపంచాయతీ భవనంను రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతీ తండాను ప్రత్యేక గ్రామపంచాయతీ చేసి తండాలను అభివృద్ధి చేసి ప్రతీ తండా నూతన గ్రామపంచాయతీ భవనాలు ఏర్పాటు చేసి అభివృద్ధి పథంలో నడిపిస్తున్న మన సీఎం కేసీఆర్ లక్ష్యం అని, ప్రతీ తండాకు విద్య,వైద్యం, తాగునీటి సౌకర్యాలు కల్పించాలన్నదే కేసీఆర్ లక్ష్యం అన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శివలింగయ్య, స్థానిక సర్పంచ్ సునిత రమేష్, ఎంపీటీసీ ధరావత్ జ్యోతి రవీంద్రనాయక్, కెలోతు సత్తెమ్మ భిక్షపతి, మండలపార్టీ అధ్యక్షుడు సిందె రామోజీ, ఎంపీటీసీ రాంకోటి, మండల యూత్ అధ్యక్షుడు దేశగాని సతీష్‌గౌడ్, మండల ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# కార్పోరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు



చిల్పూర్, జూన్ 20 ప్రభాతవార్త : రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా విద్యాదినోత్సవం సందర్భంగా మంగళవారం చిల్పూర్ మండలంలోని మల్కాపుర్, రాజవరం గ్రామాల్లో ప్రాథమిక పాఠశాల, విద్యాలయం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన విద్యాదినోత్సవ వేడుకల్లో జడ్పీచైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా విద్యార్థులకు స్కూల్ యూనిఫాం, పుస్తకాలు పంపిణీ చేశారు. అనంతరం మల్కాపూర్ గ్రామంలో మహిళా సంఘం కమ్యునిటి హాల్ నిర్మాణానికి జడ్పీ నిధుల ద్వారా మంజూరైన 5లక్షల రూపాయల ప్రొసిడింగ్ పత్రాన్ని గ్రామస్తులకు అందచేశారు. కార్యక్రమంలో సర్పంచ్ కొంగరి రవి, ఉపసర్పంచ్ బొబ్బుల వంశీ, జనగాం యాదగిరి, ఎంపీటీసీలు గ్రామశాఖ అధ్యక్షులు, రైతు కోఆర్డినేటర్లు, ప్రధానోపాధ్యాయులు, ఇతరప్రజా ప్రతినిధులు, పార్టీనాయకులు, ప్రభుత్వ అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు. అదేవిధంగా రాజవరం గ్రామం దగ్గరలోని కస్తూర్బా పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో జడ్పీచైర్మన్ సంపత్‌రెడ్డి పాల్గొని విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫాం అందచేశారు. కార్యక్రమంలో పాఠశాల ఎస్‌ఓ ప్రశాంతి, గ్రామసర్పంచ్ తిరుమల, ఎంపీటిసి లలితాదేవి పాల్గొన్నారు.

## ఆర్‌టీసీ ప్రయాణీకులకు తీరనున్న నీళ్లకష్టం

రఘునాథపల్లి, జూన్ 20 ప్రభాతవార్త : గత కొన్ని సంవత్సరాలుగా రఘునాథపల్లి మండలకేంద్రంలోని ఆర్‌టీసీ బస్టాండ్ వద్ద నీళ్ల సౌకర్యం లేక ప్రయాణీకులు, విద్యార్థులు, మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారనే విషయాన్ని విలేజ్ బస్ ఆఫీసర్ కుర్ర సురేందర్‌గౌడ్ ఆర్‌టీసీ ఇంజనీర్ భాస్కర్‌కు తెలియచేయగా వెంటనే స్పందించిన ఆయన మంగళవారం ఆర్‌టీసీ బస్టాండ్ వద్ద బోరు వేయించారు. బోరుకు త్వరలోనే మోటారు బిగించి ప్రయాణీకుల అవసరాలు తీరుస్తామన్నారు. అదేవిధంగా అశ్వరావుపల్లి మచ్చుపహాడ్, కోడూరు గ్రామాలకు బస్సు సౌకర్యం లేక విద్యార్థులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్న విషయాన్ని జనగామ ఆర్‌టీసీ డీఎం జ్యోత్స్నకు ఫోన్‌ద్వారా తెలుపగా వెంటనే స్పందించిన ఆర్‌టీసీ డీఎం రేపటి నుంచి బస్సులు పునరుద్దరిస్తామని హామీ ఇచ్చారన్నారు. దీంతో మండల ప్రజలు, విద్యార్థులు సంతోషం వ్యక్తంచేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు పోకల శివకుమార్, తూముకుంట్ల సురేందర్‌రెడ్డి, నాయకులు నామాల బుచ్చయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.



## గూడూరులో గ్రంథాలయ పౌర పఠనాలయం ప్రారంభం



పాలకుర్తి, జూన్ 20 ప్రభాతవార్త : మండలంలోని గూడూరు గ్రామంలో గ్రంథాలయ పౌర పఠనాలయంను జిల్లా గ్రంథాలయసంస్థ చైర్మన్ కృష్ణారెడ్డి ప్రారంభించారు. తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఈరోజు విద్యాదినోత్సవం సందర్భంగా మండలంలోని గూడూరు గ్రామంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో పౌర పఠనాలయంను ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు శ్రీబుగులు వేంకటేశ్వరస్వామి సన్నిధిలో ఆధ్యాత్మిక దినోత్సవం

చిల్పూర్, జూన్ 20 ప్రభాతవార్త : చిల్పూర్ మండలం గ్రామంలో శ్రీబుగులు వేంకటేశ్వరస్వామి సన్నిధిలో ఆధ్యాత్మిక హోమానికి అధికసంఖ్యలో భక్తులు హాజరు కావాలని దేవస్థాన దేవాలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు కోరారు. అదేవిధంగా నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య వరంగల్ పోలీస్‌కమిషనర్ సీపీ రంగనాథ్, పార్టీ శ్రేణులు, భక్తులు హాజరు కావాలని కోరారు.

పాలకుర్తి వార్త

## విద్యాభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట



జఫర్‌గడ్, జూన్ 20 ప్రభాతవార్త : రాష్ట్రంలో విద్యాభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నారని జడ్పీటీసీ బేబి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మండలంలోని అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా విద్యా దినోత్సవం ఘనంగా తిమ్మంపేట గ్రామంలో ర్యాలీ, మానవహారం నిర్వహించారు. మండలకేంద్రంలో ప్రభుత్వం తలపెట్టిన మన ఊరు మనబడి పథకం కింద మంజూరైన డిజిటల్ ఐఎఫ్‌పీటీ తరగతులను, గ్రంథాలయాన్ని విద్యార్థులు ఉపయోగించుకోవాలని ప్రధానోపాధ్యాయులు గణేష్‌రెడ్డి కోరారు. అదేవిధంగా మండలకేంద్రంలోని మోడల్‌స్కూల్‌లో సరస్వతి పూజ హోమ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మోడల్‌స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీకాంత్, హెచ్‌ఎం శోభారాణి, ఎస్‌ఎంసీ చైర్‌పర్సన్ పుష్పారాణి, ఉపాధ్యాయులు శ్రావణ్‌కుమార్, వేణు,ప్రతాప్, సుస్మిత, శ్రీలత పాల్గొన్నారు.

## బాసర తరహా సామూహిక అక్షరాభ్యాసం



కొడకండ్ల, జూన్ 20 ప్రభాతవార్త : తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మండలకేంద్రంలో మంగళవారం ప్రాథమిక పాఠశాల హరిజన కాలనీ పాఠశాలలో విద్యాదినోత్సవం సందర్భంగా ఈ సంవత్సరం నూతనంగా ఒకటవ తరగతిలో చేరిన విద్యార్థులకు వేదపండితులు దక్షిణమూర్తి, మౌర్యతేజ ఆధ్వర్యంలో సరస్వతి పూజ నిర్వహించి బాసర తరహా సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దోర్నం ప్రభాకర్, ఉపాధ్యాయులు రాజు, కవిత, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ అందె యాకయ్య, అంగన్‌వాడీ టీచర్లు నర్సమ్మ, వినోద పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈ విద్యాసంవత్సరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన రెసిడెన్షియల్ పాఠశాలలో సీటు వచ్చిన విద్యార్థులను వారి తల్లిదండ్రులను సన్మానించారు.

## ద్విచక్రవాహనం దగ్ధం



జనగామ, జూన్ 20 ప్రభాతవార్త : ద్విచక్రవాహనం దగ్ధమైన సంఘటన మంగళవారం జనగామలో చోటుచేసుకుంది. సంఘటనకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. పట్టణానికి చెందిన తాపీమేస్త్రీ కందుల అరుణ్‌కుమార్ తనకు చెందిన బుల్లెట్ వాహనాన్ని సోమవారం రాత్రి తన ఇంటి ప్రాంగణంలో పార్కింగ్ చేసి ఇంట్లోకి వెళ్లాడన్నారు. తెల్లవారుజామున లేచి చూసేసరికి బుల్లెట్ వాహనం పూర్తిస్థాయిలో దగ్ధమైందని బాధితుడు వాపోయాడు. ఈసంఘటనపై ఎవరైనా నిప్పుపెట్టారా లేదా ఇంకా ఏదైనా ఘటన జరిగిందా అనే విషయమై పోలీసులకు సమాచారం అందించారు. కాగా, సంఘటనపై పోలీసులు పూర్తిస్థాయిలో విచారణ చేపడుతున్నట్లు తెలిసింది.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## భూపాలపల్లి మున్సిపాలిటికి బెస్ట్ హరితోత్సవ అవార్డు

*భూపాలపల్లి, జూన్20, ప్రభాతవార్త*



తెలంగాణ దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా బెస్ట్ హరితోత్సవం అవార్డును భూపాలపల్లి మున్సిపాలిటి దక్కించుకుంది. తెలంగాణ దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా సోమవారం రవీంద్రభారతిలో తెలంగాణ అటవీ శాఖ నిర్వహించిన హరితోత్సవ కార్యక్రమంలో పర్యావరణ, అటవీ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి నుంచి బెస్ట్ హరితోత్సవ మున్సిపాలిటి అవార్డును చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణి అందుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు మంత్రులు, అధికారులు పాల్గొన్నారు.

## బండి సంజయ్ సభను విజయవంతం చేయాలి

### ఘనంగా స్వాగతం పలకాలి

*భూపాలపల్లి, జూన్20, ప్రభాతవార్త*




తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్ ఈనెల 22న జయశంకర్ భూపాలపల్లి పట్టణంలో చేపట్టిన పర్యటన విజయవంతం చేయాలని రాష్ట్ర నాయకులు చందుపట్ల సత్యపాల్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు కన్నం యుగదీశ్వర్ కోరారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పట్టణంలోని శ్రీభక్తాంజనేయస్వామి ఆలయం పక్కన బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్రం ఇంచార్జీలు, అర్బన్ నాయకులు, కౌన్సిలర్‌గా పోటీ చేసి ఓడిపోయిన నాయకులు, భూపాలపల్లి నియోజక వర్గ నాయకులు హాజరు కావాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు బండి సంజయ్ రాక సందర్భంగా ఘనంగా స్వాగతం పలకాలని, పార్టీ కార్యకర్తలు, నాయకులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు సామల మదుసూదన్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి ఎరుకల గణపతి, ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షుడు దొంగల రాజేందర్, నాయకులు ఓరుగంటి భగవాన్, మందల రఘునాథ్‌రెడ్డి, మాచనవేని రవీందర్, తోట ఓదెలు, ఊరటి మునేందర్, పొన్నాల కోమురయ్య, నాంపల్లికుమార్, పొన్న శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీ గురుకుల కళాశాలలో విద్యా దినోత్సవం

*భూపాలపల్లి, జూన్20, ప్రభాతవార్త*

తెలంగాణ దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా పట్టణంలోని మైనార్టీ గురుకుల కళాశాలలో మంగళవారం తెలంగాణ విద్యా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంకు జిల్లా అల్ప సంఖ్యాక వర్గాల అధికారిణి బుర్ర సునిత హాజరై మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం గురుకుల పాఠశాలల్లో కల్పించిన సౌకర్యాలను వినియోగించుకొని విద్యార్థులు ఉన్నత స్థానాలకు ఎదగాలని కోరారు. ఉమ్మడి వరంగల్ జిల్లా సమన్వయకర్త టి శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు వివిధ పోటీ పరీక్షలలో సత్తా చాటే విధంగా సన్నద్ధం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కో ఆర్డినేటర్ రూహినా, ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు, కౌన్సిలర్ మహ్మద్ అలీ, తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన

*భూపాలపల్లి, జూన్20, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో కోటి రూపాయల ఖర్చుతో జిల్లా గ్రంథాలయ భవన నిర్మాణ పనులకు మంగళవారం ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు చదవాలనే తపన, ఆసక్తి ఉంటే సాధించలేనిది ఏమీ లేదని, విద్యకు ధనిక పేద భేదం లేదన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేజీ నుండి పీజీ వరకు విద్యను అందిస్తుందని, బీసీ, మైనార్టీ, సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేసి మెరుగైన విద్యను అందిస్తుందని అన్నారు. చదువుకోవాలనే ఆసక్తి ఉండి రేపు రాబోవు తరాలు మంచి నైపుణ్యం, విద్యను పొందటం కోసం కోటి రూపాయల వ్యయంతో అత్యాధునిక వసతులతో గ్రంధాలయ నిర్మాణం చేపట్టనున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ టిఎస్ దివాకర, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్, మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణిసిద్దూ, వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, సంస్థ కార్యదర్శి శ్రీలత, జడ్పీ వైస్ చైర్ పర్సన్ కళ్లెపు శోభరఘుపతిరావు, కౌన్సిలర్ ముంజాల రవీందర్ పాల్గొన్నారు. అనంతరం జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్ మాట్లాడుతూ జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 22 పౌర పఠన మందిరాలు మంజూరు చేయటం జరిగిందని వెల్లడించారు. భూపాలపల్లి మండలంలో గోర్లవీడు, గుర్రంపేట, చిట్యాల మండలంలో జడల్‌పేట, జూకల్, టేకుమట్ల మండలంలో ఏంపెడు, టేకుమట్ల, మొగుళ్లపల్లి మండలంలో మొట్లపల్లి, రంగాపూర్, గణపురం మండలంలో గాంధీనగర్, మైలారం, రేగొండ మండలంలో కొడవటంచ, రూపిరెడ్డిపల్లి, కాటారం మండలంలో అంకూషాపూర్, మేడిపల్లి, మహాముత్తారం మండలంలో నల్లగుంట, మీనాజీపేట, మహాదేవ్‌పూర్ మండలంలో అంబటిపల్లి, మెట్‌పల్లి, పలిమెల మండలంలో ముకునూరు, సర్వాయిపేట, మల్హర్ మండలంలో కొయ్యూరు, రుద్రారం పౌర పఠన మందిరాలను ఏర్పాటు చేయటం జరిగిందని బుర్ర రమేష్ వివరించారు.

# వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయం

*భూపాలపల్లి, జూన్16, ప్రభాతవార్త*



వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయమని, త్వరలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపు లక్ష్యంగా ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త పనిచేయాలని టీపీసీసీ మెంబర్, భూపాలపల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ గండ్ర సత్యనారాయణరావు అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో భూపాలపల్లి పట్టణ కమిటీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించగా డీసీసీ అధ్యక్షుడు అయిత ప్రకాష్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గండ్ర సత్యనారాయణరావు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావటం ఖాయమని, వచ్చే నాలుగు నెలలు కష్టపడితే భూపాలపల్లి నియోజక వర్గంలో కాంగ్రెస్ జండాను ఎగురవేస్తామని ప్రకటించారు. తెలంగాణ రాష్ట్రంలో కల్వకుంట్ల కుటుంబం మాత్రమే బాగుపడిందని, ఇచ్చిన హామీలను అమలు చేయటంలో తెలంగాణ ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందని ఆరోపించారు. 9 ఏళ్ల పాలనలో ఏ ఒక్క వర్గం సంతోషంగా లేదని, దశాబ్ధి ఉత్సవాల పేరిట ప్రజాధనంను దుర్వినియోగం చేస్తున్నారని విమర్శించారు.

**నూతన పట్టణ కమిటీ ఎన్నిక :** పట్టణ కమిటీ అధ్యక్షుడుగా ఇస్లావత్ దేవన్, వర్కింగ్ ప్రసిడెంట్‌గా పిప్పాల రాజేందర్, వైస్ ప్రసిడెంట్‌లుగా కన్నెబోయిన వేణుగోపాల్, పొనగంటి శ్రీనివాస్, అమరవేణి సంపత్‌రావు, బేతెల్లి మదుకర్‌రెడ్డి, గజవెల్లి అర్జున్, ప్రధాన కార్యదర్శులుగా బడితెల స్వామి, వెన్నపురెడ్డి మహేష్‌రెడ్డి, యండి అబ్దుల్‌ఖాసీం, గుమాస భూమయ్య, శనిగరం శ్రీనివాస్, కాగితోజు రమణాచారి, బుర్ర అనిల్‌గౌడ్, జోరు వెంకటేశ్వర్లు, కంచర్ల సదానందం, నూకలమర్రి గోపి, కావటి నరేష్, కార్యదర్శి కేతిరి సుభాష్, కోశాధికారి వెంకీయాదవ్‌లను ఎన్నుకున్నారు. టీపీసీసీ మెంబర్ చల్లూరి మధు, జిల్లా ప్రధాన కార్యదర్శి దూడపాక శంకర్, నాయకులు మండల తిరుపతి, భువనసుందర్, పోరిక సమ్మయ్యనాయక్, ఇస్లావత్ దేవన్, కర్ణాకర్, తోట సంతోష్, రాంనేని రవీందర్, అంబాల శ్రీనివాస్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ బచావో యాత్ర పోస్టర్ ఆవిష్కరణ

*భూపాలపల్లి, జూన్20, ప్రభాతవార్త*



తెలంగాణ బచావో యాత్ర పోస్టర్‌ను భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం కార్యాలయంలో మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ జన సమితి జిల్లా కన్వీనర్ రత్నం కిరణ్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంతో అధికారంలోకి వచ్చిన పాలకులు పోరాట చరిత్రను మరచి స్వరాష్ట్రం కోసం ప్రజలు నిస్వార్ధంగా చేసిన పోరాటాలను మరచి ప్రజా సంక్షేమాన్ని తాకట్టు పెట్టి అధికార కుటుంబ ప్రయోజనాల కోసం పాలన సాగిస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ ఉద్యమంలో క్రీయాశీలకంగా పాల్గొనిఉద్యమాలకు పెద్ద దిక్కుగా ఉన్న ప్రజా సంఘాల నాయకులను దేశ ద్రోహం లాంటి అక్రమ కేసులను బనాయిస్తూ వారిని ఇబ్బందులకు గురి చేస్తున్నారని విమర్శించారు. తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ కామెర గట్టయ్య మాట్లాడుతూ 150 మంది ఉద్యమ కారులపై పెట్టిన ఉపా కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంను డిమాండ్ చేశారు. ఏక వ్యక్తి కేంద్రంగా తెలంగాణలో నిరంకుశపాలన సాగుతుందని, ప్రజా సంక్షేమంను గాలికి వదిలి కుటుంబ పాలన సాగిస్తున్నారని అన్నారు. తెలంగాణ అస్తిత్వం, హక్కులను కాపాడుకోవటం కోసం ప్రజాస్వామిక తెలంగాణ ఒకటే లక్ష్యంగా తెలంగాణ బచావో కార్యక్రమంను తెలంగాణ జన సమితి అధ్యక్షులు కోదండరాం చేపట్టిన తెలంగాణ బచావో యాత్రను విజయవంతం చేయాలని కోరారు. అక్కంపేట నుండి మేడారం వరకు జూన్ 21,22 తేదీలలో నిర్వహించే యాత్రను విజయవంతం చేయాలన్నారు. భూపాలపల్లి ఏరియాలోని కేటికే 5 గని వద్ద ఉదయం 6 గంటలకు సింగరేణి కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం కోదండరాం ప్రసంగిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నామాల శ్రీనివాస్, చంద్రగిరి శంకర్, యుగేందర్, పోతుల నరసన్న, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# హోమ్‌గార్డు మదార్‌కు ఆత్మీయ వీడ్కోలు

మహబూబాబాద్, జూన్20, ప్రభాతవార్త

హోమ్‌గార్డు అధికారిగా అమూల్యమైన సేవలందించి పదవీవిరమణ పొందిన ఎస్‌కె మధార్‌కు మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పి శరత్‌చంద్రపవార్ పూలమాల వేసి ఘనంగా శాలువాతో సత్కరించాడు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ.. పదవీవిరమణ ప్రతి ఉద్యోగికి తప్పదని, ఉద్యోగంలో ఉన్నప్పుడు చేసిన సేవలే ఉద్యోగాణంతరం కూడా వ్యక్తి గుర్తుండేలా మంచి పేరు ప్రఖ్యాతలు తెస్తాయన్నారు. పోలీస్ విభాగంలో సుదీర్ఘకాలం విదులు నిర్వహించి చేసిన సేవను మరువమని, పదవీవిరమణ చేసిన అనంతరం ఎలాంటి సమస్య వచ్చినా సంప్రదించవచ్చున్నారు. ఇకపై మీ కుటుంబ సభ్యులతో ఆనందంగా జీవితాంతం ఆయురారోగ్యాలతో సఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ వాహనంలో లాంచనంగా ఇంటికి సాగనంపారు. ఈ కార్యక్రమంలో ఎస్పి వెంట ఏఎస్పి జోగుల చెన్నయ్య, ఆర్ఐ నర్సయ్య, లాల్‌బాబు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

# కార్పోరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల రూపకల్పన

గార్ల, జూన్20 ప్రభాతవార్త:

మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో అన్ని మౌళిక వసతులకు శ్రీకారం చుటి కార్పోరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను రూపుదిద్దేందుకు ముఖ్యమంత్రి కేసిఆర్ ఎంతో కృషి చేస్తున్నారని ఇల్లందు శాసనసభ్యురాలు బాణోత్ హరిప్రియనాయక్ అన్నారు. తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా విద్యాధినోత్సవం సందర్బంగా మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల నందు నూతనంగా నిర్మించిన అదనపు తరగతుల భవనాన్ని ఆమే ముఖ్య అతిధిగా పాల్గొని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమే మాట్లాడుతు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ బడుల అభ్యున్నతి చేయడమే లక్ష్యంగా మన ఊరి మనబడి కార్యక్రమంలో భాగంగా విద్యలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారన్నారు. మండలంలో ఎంపిక కాబడిన పాఠశాలలను 5కోట్లరూపాయలు వెచ్చించి 12రకాల మౌళిక వసతుల రూపకల్పన, టాయిలెట్ గదులు, మిషన్‌భగీరధ మంచినీటి



వసతి, డిజిటల్ తరగతుల రూపకల్పన, అన్నిరకాల మౌలిక వసతుల కల్పంచడం జరుగుతందని, అంతేకాకుండా ఉచితంగా నోట్, పాఠ్యపుస్తకాలు, రెండుజతల ఏకరూపదుస్తులు, మద్యాహ్న భోజనం అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల బోధన నాణ్యమైన విద్యను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు ఏకరూపదుస్తులు, నోట్, పాఠ్యపుస్తకాలు పంపిణి చేసి, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అందించే రాగజావను పిల్లలకు స్వయంగా తాగించారు. మండలంలోని ఉత్తమ ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో బిఆర్‌ఎస్ మండల అద్యక్షులు గంగావత్ లక్ష్మణ్‌నాయక్, సర్పంచ్ అజ్మిర బన్సిలాల్, ఎంపిటిసిల ఫోరం మండల అద్యక్షులు శీలంశెట్టి రమేష్, శేరిపురం సర్పంచ్ ధరావత్ సక్రు, బయ్యారం బిఆర్‌ఎస్ మండల అద్యక్షులు, వైస్‌ఎంపిపి తాతాగణేష్, బయ్యారం సొసైటీ వైస్‌చైర్మన్ గంగుల సత్యనారాయణ, మండల విదాధికారి పూల్‌చంద్, ఎంపిడిఓ రవీందర్ డిప్యూటి తహశీల్దార్ వీరన్న, ఎంపిఓ రజిని, గార్ల బయ్యారం సిఐ బాలాజీ, ఎస్సై బాణోత్ వెంకన్న, నాయకులు గణేష్, రావూజీ, బుడిగమురళి, షఫి, లింగయ్య, లచ్చు, వెంకట్, సోషల్‌మీడి ప్రతినిధులు వల్లపుదాసు వెంకటేశ్వర్లు, అలవాల శ్రీనివాస్, ప్రధానోపాద్యాయులు శీలంశెట్టి వెంకటేశ్వర్లు, వెంకట్రావ్, బోజ్య, లోకేష్, రామచంద్రు, కోటేశ్వరీ, మాళోత్‌శివ, పుష్పకుమారి, రేణుక, ఉపాద్యాయులు బాంచంద్, మంగిలాల్, పద్మ, మమత, మండల అధికారులు, తదితరులున్నారు.

# ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటా



మరిపెడ, జూన్20, ప్రభాతవార్త

ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడు కుంటా నని డోర్నకల్ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యా నాయక్ అన్నారు. మంగళవారం మండలంలోని బాలినెధ ర్మారం, తండ ధర్మారం, గుర్రప్పతండాలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మహిళలు, గిరిజనులు బతుకమ్మలు, బోనాలతో ఘనస్వాగతం పలికారు. నాయకులు గజమాలతో సత్కరించి, శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కార్యకర్తలే నాకు కొండంత అండ అన్నారు. బిఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ప్రజా సంక్షేమ పథకాలను ఇంటింటికి చేరవేసే బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందన్నారు. నియోజకవర్గ ప్రజలకు నేను చేసిన సేవను గుర్తించి నాకు ఓట్లు వేస్తారన్నారు. ఎన్నికల సమయంలో వలసలు వచ్చిపోయే నాయకుల మాయమాటలు ఎవరు నమ్మరన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు, ఎంపిపి గుగులోతు అరుణరాంబాబు, జెడ్పిటిసి తేజావత్ శారధరవీందర్, మాజీ ఒడిసిఎంఎస్ చైర్మన్ కుడితి మహేందర్‌రెడ్డి, మాజీ ఎంపిపి గుగులోతు వెంకన్న, ఎవన్ కాంట్రాక్టర్ అచ్యుత్‌రావు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు ఆనంద్, అనూషవెంకన్న, లక్ష్మిలక్‌పతి తదితరులు పాల్గొన్నారు.

# విత్తన దుఖాణాల్లో తనిఖీలు

మహబూబాబాద్, జూన్20, ప్రభాతవార్త



పట్టణంలోని పలు విత్తన దుకాణాల్లో జిల్లా వ్యవసాయ అధికారి ఛత్రునాయక్ ఆధ్వర్యంలో మంగళవారం వ్యవసాయ అధికారులు తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో భాగంగా గణేష్ ఫర్టిలైజర్స్, భవాని ఫర్టిలైజర్స్, ఫెస్టిసైడ్స్, నర్సింహ ఫర్టిలైజర్స్, ఫెస్టీసీడ్స్ దుకాణాలను తనిఖీలు నిర్వహించి స్టాక్ రిజిస్టర్‌లో వివరాలు నమోదు చేయని విత్తనాలను విక్రయించకుండా నిలుపుదల చేయాలని ఆదేశాలిచ్చారు. బిల్‌బుక్కులు, స్టాక్ ఇన్వాయిస్‌లు, కంపెనీ లైసెన్స్‌లను పరిశీలించారు. ప్రభుత్వ అనుమతి ఉన్న విత్తనాలను మాత్రమే రైతులకు విక్రయించాలన్నారు. ఈ తనిఖీల్లో ఎడిఎ ఎం.లక్ష్మినారాయణ, టెక్నికల్ ఎడిఎ రాజనరేందర్, ఎవో సారయ్య, మండల వ్యవసాయ అధికారి తిరుపతిరెడ్డిలు పాల్గొన్నారు.

# పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

మహబూబాబాద్ నెహ్రూసెంటర్, జూన్20, ప్రభాతవార్త



ఇళ్లులేని నిరుపేదలందరికి ఇళ్లస్థలాలు ఇవ్వాలని సిఐటియు రాష్ట్ర కోశాధికారి వంగూరి రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఆకుల రాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.. పట్టణంలోని ఇల్లులేని నిరుపేదలు సిపియం, సిఐటియు ఆధ్వర్యంలో గుడిసెలు వేసుకొని నివాసం ఉంటుంటే పోలీసులు, రెవెన్యూ అధికారులు, మున్సిపల్ అధికారులు ప్రజలు వేసుకున్న గుడిసెలను పూర్తిగా నెలమట్టం చేయడం దుర్మార్గపు చర్య అన్నారు. అనేకమంది ప్రభుత్వ భూములను అన్యాక్రాంతం చేస్తూ లక్షల రూపాయలకు అమ్ముకుంటుంటే చూసి చూడనట్లు వ్యవహరించిన ప్రభుత్వం పేదలు 80గజాల స్థలంలో గుడిసెలు వేసుకుంటే వారిపై దాడులు చేయించడం సరికాదన్నారు. ఇప్పటికైనా రాష్ట్రప్రభుత్వం పేదలు వేసుకున్న గుడిసెలకు పట్టాలు ఇవ్వాలని, ఇల్లు కట్టుకోవడానికి రూ.5లక్షల సాయం చేయాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కుంట ఉపేందర్, జిల్లా నాయకులు సమ్మెట రాజమౌళి, కుమ్మరికుంట్ల నాగన్న, సరోజ, వెంకన్న, జయరాజు, పాల్గొన్నారు.

# నేను బిఆర్‌ఎస్ కార్యకర్తనే

మరిపెడ, జూన్20, ప్రభాతవార్త



నేను బిఆర్‌ఎస్ కార్యకర్తనేనని సర్పంచ్ తనయుడు తేజావత్ భరత్‌కుమార్ అన్నారు. మంగళవారం మండలంలోని మూలమర్రితండా గ్రామపంచాయతీ కార్యాలయానికి తాళం వేసిన సంఘటనపై ఘాటుగా స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బిఆర్‌ఎస్ కార్యకర్తలు, నాయకులు కొంతమంది కావాలనే తనమీద ఉద్దేశపూర్వకంగా నామీద తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. గ్రామపంచాయతీ కార్యాలయానికి తాళం వేయడం, రోడ్డుపై ట్రాక్టర్ నిలిపి నిరసన తెలుపడం సరికాదన్నారు. గ్రామపంచాయతీ తీర్మాణం పెట్టిన తర్వాతనే లక్షరూపాయల సీసీరోడ్డుకు ఎమ్మెల్యే రెడ్యానాయక్ శంకుస్థాపన చేశారన్నారు. ఎమ్మెల్యే అనుచరులు నామీద కొంతమంది కక్ష్య వేదింపు చర్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా నామీద చేసే దృష్ప్రచారాన్ని ఆపాలని కోరారు. గ్రామపంచాయతీ అభివృద్ధికి ఎల్లవేళలా కృషిచేస్తానని తెలిపారు. ఆయన వెంట బిఆర్‌ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ కళాశాల విద్యార్థులకు ఆదర్శంగా నిలిచిన ఆకాష్



గార్ల, జూన్20 ప్రభాతవార్త:

స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్‌మీడియేట్ పూర్తిచేసి జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్షలలో ప్రతిభచూపి ఆల్‌ఇండియా ఎస్టికేటగిరిలో 142ర్యాంకు సాధించిన ఆకాశ్ కళాశాల విద్యార్థులకు ఆదర్శంగా నిలిచారని బహుజన సమాజ్‌పార్టీ మండల అద్యక్షులు అజ్మీర వెంకన్న అన్నారు. మంగళవారం స్థానిక జూనియర్ కళాశాలలో విద్యార్థి ఆకాశ్‌ను శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతు ఒక సాధారణ కుటుంబం గల ఆకాశ్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కష్టపడి చదివి మంచి మార్కులు సాధించడమే కాక జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్షలలలో 142వర్యాంక్ సాధించి కష్టపడి చదివితే దేనినైనా సాధించవచ్చుని నిరూపించాడని కొనియాడారు. ప్రతి విద్యార్థి ఇష్టపడి చదవాలని అద్యాపకుల సలహా, సూచనలు తప్పక పాటించి ప్రణాళిక ప్రకారం కష్టపడి చదివితే అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవచ్చుని అన్నారు. ఈకార్యక్రమంలో కళాశాల అద్యాపకులు, వార్డుసభ్యులు తోడేటి శ్రీనివాస్, జగదీష్, హాలావత్ వాగ్యా, తదితరులున్నారు.

# కనుమరుగైన కవిత్వాలను గ్రంథాలయాలు అందిస్తున్నాయి

మహబూబాబాద్, జూన్20, ప్రభాతవార్త



అనేకమంది కవులు రచించిన రచనలు, కవిత్వాలు కనుమరు గైనా తిరిగి గ్రంథాలయాలు వాటిని పాఠకులకు అందిస్తు న్నాయని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం విద్యాదినోత్సవం సందర్భంగా కవి సమ్మేళన కార్యక్రమాన్ని జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించారు. మొదటగా తెలంగాణతల్లి, సరస్వతిదేవి చిత్రపటాలకు పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎందరో మహానుభావులు, కవులు, కళాకారులు కాలగమనంలో కనుమరుగైనా వారి రచన, రచన సౌరభాన్ని నిత్య నూతనంగా ప్రజలకు పంచి పెంట్టడంలో గ్రంథాలయాలు ప్రముఖ ప్రాత వహిస్తున్నాయని అన్నారు. కవి సమ్మేళనంలో పాల్గొన్న కవులు తమ రచనల్లోని కవిత్వం, పద్యరత్నాలను గానం చేశారు. పాల్గొన్న కవులందరిని చైర్మన్ శాలువా, ప్రశంసా పత్రాలతో సత్కరించారు. అనంతరం గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శనను కవులతోపాటు విద్యార్థిని విద్యార్థులు తిలకించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయసంస్థ పాలకమండలి సభ్యులు నిమ్మల శ్రీనివాస్, పెద్ద సైదులు, లైబ్రేరియన్ విజేందర్, సిహెచ్ రవి, రుద్రారపు వీరేందర్, భూలక్ష్మి, జికె కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఆద్యాత్మిక దినోత్సవం

కురవి, జూన్20, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా నేడు మండలకేంద్రంలోని భద్రకాళి సమేత వీరభద్రస్వామి ఆలయంలో తెలంగాణ ఆద్యాత్మిక దినోత్సవాన్ని నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో సత్యనారాయణ మంగళవారం ఒక ప్రకటనలో పెర్కొన్నాడు. ఉదయం ప్రాత:కాలపూజ, అభిషేకాలు, రుద్రహోమం, కళ్యాణం, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. భక్తులందరు అధికసంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# గ్రీన్‌టాక్స్ పేరిట వాహనదారులపై భారం



**తొర్రూరు రూరల్, జూన్20, ప్రభాతవార్త**

తెలంగాణ ప్రభుత్వం హరితపన్నును పెంచి వాహనదారులపై మోపడం సరికాదని మాజీ టిపిసిసి సభ్యుడు ముత్తినేని సోమేశ్వర్‌రావు అన్నారు. మంగళవారం డివిజన్‌కేంద్రంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గతంలో 15ఏళ్ల జీవితకాలం దాటిన వాహనాలకు నామమాత్రంగా గ్రీన్‌టాక్స్ ఉండేదని, ఇప్పుడు శ్లాబుల వారిగా 6నుండి 10వేల వరకు పన్నులు విదించడం దారణమన్నారు. ఈ వివరాలను అధికారికంగా వెల్లడించకుండా రవాణాశాఖ గోప్యంగా ఉంచడం సిగ్గుచేటన్నారు. దీనికి సంబందించిన ఉత్తర్వును కూడా ఆన్‌లైన్‌లో పొందుపర్చకుండా జాగ్రత్తపడడం దొడ్డిదారిన డబ్బులు వసూలు చేసేందుకే అని పెర్కొన్నారు. అకాల వర్షాలతో పంటనష్టపోయిన రైతులకు సిఎం ప్రకటించిన పంట నష్టపరిహారం ఏ ఒక్క రైతుకు అందలేదన్నారు. బూటకపు హామీలతో రైతులను సిఎం కేసీఆర్ మోసగిస్తున్నాడని అన్నారు. కర్ణాటక ఫలితాలు తెలంగానలో పునరావృతం అవుతాయని, కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం అన్నారు. ఈ కార్యక్రమంలో బిసి సెల్ మండల అధ్యక్షుడు దీకొండ శ్రీనివాస్, జిల్లా నాయకులు కోటగిరి సుదర్శన్, నలమాస సమ్మయ్య, ఎస్సి సెల్ మండల అధ్యక్షుడు బచ్చలి లక్ష్మణ్ పాల్గొన్నారు.

## యెగాపై ఆసక్తి పెంపొందించుకోవాలి

**తొర్రూరు రూరల్, జూన్20, ప్రభాతవార్త**



యెగాపై విద్యార్థులు ఆసక్తి పెంపొందించుకోవాలని పిఎస్ఆర్ పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ పొనుగోటి సోమేశ్వర్‌రావు అన్నారు. అంతర్జాతీయ యెగా దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం మండలంలోని వెలికట్టె గ్రామ శివారులోని పిఎస్ఆర్ పాఠశాలలో ముందస్తుగా యెగా దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థులు యెగాడే ఆకారంలో కూర్చొని ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా సోమేశ్వర్‌రావు మాట్లాడుతూ.. యెగా భారతదేశంలో పుట్టి ప్రపంచ వ్యాప్తంగా విస్తరించిందని, అనేక రుగ్మతలను నయం చేసేందుకు యెగా ముఖ్యమైన సాధనమని పెర్కొన్నారు. ప్రజలు ఆసుపత్రులకు దూరంగా ఉండాలంటే క్రమం తప్పకుండా యెగాసనాలు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ బినరజీ, ఉపాద్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మంథని దేవాలయాలను దర్శించిన శృంగేరీ శివగంగా పీఠాదీశ్వరులు

**మంథని - ప్రభాతవార్త**

దక్షిణాన్మయ శృంగేరి శివగంగ శారదా పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ



పురుషోత్తమ భారతి స్వామి మంగళవారం మంథని పట్టణంలోని పలు దేవాల యాలను సందర్శించారు. ఉదయం స్థానిక గోదావరితీరంలో స్నానమాచరించిన అనంతరం శ్రీగౌతమేశ్వర స్వామిని దర్శించుకుని అభిషేకం నిర్వహించారు. అనంతరం శ్రీసురాభాండేశ్వర స్వామిని, శ్రీమహాలక్ష్మి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలునిర్వహించారు. ఇదిలా ఉండగా సోమవారం రాత్రి కాళేశ్వరం మీదుగా మంథని కి చేరుకున్న స్వామివారికి భకు_లు మంగళహరతులతో స్వాగతం పలికి పురవీధుల గుండా విజయయాత్రను నిర్వహించారు. రాత్రి పట్ట ణంలోని శ్రీశీలేశ్వర సిద్దేశ్వర దేవాలయం చేరుకున్న అనంతరం పీఠాదిపతి శ్రీ చంద్రమౌళీశ్వరస్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు, మంథని పట్టణ ప్రజలు, భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## రాజీవ్‌గాంధీ యూత్ ఆన్‌లైన్‌క్విజ్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**తొర్రూరు రూరల్, జూన్20, ప్రభాతవార్త**



రాజీవ్‌గాంధీ యూత్ ఆన్‌లైన్ క్విజ్‌ను సద్వినియోగం చేసుకోవాలని టిపిసిసి సభ్యుడు డాక్టర్ లక్ష్మినారాయణనాయక్ అన్నారు. మంగళవారం డివిజన్‌కేంద్రంలోని తిరుమల గార్డెన్‌లో మూడుమండలాలకు చెందిన యువతకు రాజీవ్‌గాంధీ యూత్ ఆన్‌లైన్ క్విజ్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువతకు ఉపయోగపడే పరికరాలను అందజేయడమే లక్ష్యంగా రాజీవ్‌గాంధీ ఆన్‌లైన్ క్విజ్‌ను ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ పోటీలో 16నుండి 35సంవత్సరాల లోపు యువతి యువకులు పాల్గొనవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్‌కాంగ్రెస్ మండలాల అధ్యక్షులు హమ్యానాయక్, ముద్దసాని సురేష్, ప్రభాకర్, కౌన్సిలర్ భూసాని రాము, కిసాన్‌సెల్ అధ్యక్షుడు కందాడి అశోక్‌రెడ్డి, ఎస్సిసెల్ మండల అధ్యక్షుడు సంతోష్, నాయకులు మేకల కుమార్, నల్లపు రాజు, యువజనకాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నాగారంలో విద్యాదినోత్సవ వేడుకలు

**మంథని రూరల్ - ప్రభాతవార్త**



తెలంగాణ దశాబ్ది వేడుకల్లో భాగంగా మంగళవారం మండలంలోని నాగారం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాదినోత్స వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ముల్లకల రాజశేఖర్ ఆధ్వర్యంలో పాఠశాలలోజాతీయ జెండాను అవిష్కరించారు. అనంతరం విద్యార్థులతో గ్రామంలో బడిబాట ర్యాలీని నిర్వహించారు. పాఠశాలలో నూతనంగా చేరిన విద్యార్థులకు అక్షరాభ్యాసం చేశారు. పాఠశాలలో నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు అందించటంతో పాటు విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బూడిద మల్లేశ్, కార్యదర్శి అనిత, వార్డు సభ్యులు శైలజ, తార, జైపాల్, ఎస్ఎంసి చైర్మన్ నరేశ్, అంగన్‌వాడీ వర్కర్ ఎల్లమ్మతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.




## కేసీఆర్ పాలనలో విద్యారంగానికి పెద్దపీట

**తొర్రూరు రూరల్, జూన్20, ప్రభాతవార్త**



సిఎం కేసిఆర్‌పాలనలో ప్రభుత్వం విద్యారంగానికి పెద్దపీట వేస్తుందని ఎంపిపి తూర్పాటి చిన్నఅంజయ్య, జెడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్‌లు అన్నారు. రాష్ట్ర దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం డివిజన్‌కేంద్రంలోని ఆయా పాఠశాలల్లో విద్యా దినోత్సవాన్ని నిర్వహించారు. ప్రిన్సిపల్ జయశ్రీ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. బిఆర్ఎస్ పాలనలో రాష్ట్రం విద్యారంగంలో దూసుకెళ్తుందన్నారు. ఉమ్మడిపాలనలో విద్యారంగంలో వెనుకబడి ఉండేదని, కేసీఆర్‌నాయకత్వంలో బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో విద్యారంగం అభివృద్ధి చెందిందన్నారు. మన ఊరు-మనబడి కార్యక్రమంతో ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతులు కల్పించడబడుతున్నాయని, కార్పోరేట్‌స్థాయి విద్యను అందించేందుకు సిఎం కేసీఆర్ గురుకుల పాఠశాలల సంఖ్యను పెంచారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రోహిణి, వైస్ ప్రిన్సిపాల్ షీలాబేగం, పెరెంట్స్ కమిటీ చైర్‌ఉమెన్ రజిత, ఆసియా తస్నీర్, ఉపాద్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా విద్యా దినోత్సవం

**బెజ్జూర్,ప్రభాతవార్త :**



బెజ్జూర్ మండల వ్యాప్తంగా మంగళవారం అన్ని గ్రామాల్లోనూ తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా విద్యా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రం లోని జడ్పిఎస్ఎస్ పాఠశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి జాతీయ పతాక ఆవిష్కరణ చేశారు. అనంతరం ఏర్పాటు ఏసిన సమావేశంలో ఎంపిటిసి పర్వీన్ సుల్తానా ప్రసంగించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత విద్యా విధానం మెరుగుపడిందని విద్యార్థులందరికి సన్న బియ్యంతో భోజనం అందించడం, గురుకులాల సంఖ్య పెంపుతో విద్యార్థులను నాణ్యమైన విద్యను అందించడం మరియు మన ఊరు మన బడి పథకాన్ని ప్రవేశపెట్టి విద్యా సంస్థలన్నీటిని పునరుద్ధరించడం నూతన భవనాలు నిర్మించడం కేజి టు పిజి ఆంగ్ల మాధ్యమాన్ని ప్రశపెట్టడం జరిగిందని అన్నారు. అనంతరం విద్యార్థులకు నోట్ పుస్తకాలు, ఏకరూప దుస్తులను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో సప్రంచ్ కొట్రంగి శారద, ఎస్ఎంసి చైర్మన్ మెస్రం రాజు, నాయకులు తెలంగాణ జావీద్ కొట్రంగి భీమన్న, పెద్దల వెంకటి, పాఠశాల ఉపాధ్యాయులు , విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

## పాఠశాల అభివృద్ధికి విరాళం

**చందుర్తి, ప్రభాతవార్త :**

చందుర్తి మండలం కిష్టంపేట గ్రామంలో పాఠశాల అభివృద్ధికి మాజీ సర్పంచ్ బాణాల గంగారెడ్డి మంగళవారం విరాళం అందజేశారు. పాఠశాలలో విద్యార్థులకు నోట్ బుక్కుల కోసం పదివేల రూపాయలు విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అంబిరి కల్పన నరేష్, మాజీ సర్పంచ్ కొమ్ము రమేష్, ప్రధా నోపాధ్యాయులు శ్రీని వాస్‌రెడ్డి, నాయ కులు ఇస్మా యిల్, శ్రీనివాస్, మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

# కరెంటు సౌకర్యం లేని యోగా షెడ్డు

## కలెక్టర్ ఆదేశించినా కాని పనులు

## నేడు యోగా దినోత్సవం

**గూడూరు, జూన్ 20, ప్రభాతవార్త**

గూడూరులోని ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో నిర్వహిస్తున్న హోమియో డిస్పెన్సరీకి అనుబంధంగా నిర్మించిన యోగా షెడ్డులో విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేయడంలో జాప్యం చేస్తున్నారు. ఆరోగ్య స్వస్థత కేంద్రం పేరుతో నిర్మించిన ఈ యోగా షెడ్డును ఆయుష్‌శాఖ స్వాధీనం చేసుకున్నప్పటికీ దానిని ఉపయోగంలోకి తీసుకురావడంలో కూడా జాప్యం చోటు చేసుకుంటున్నది. ఆయుష్‌శాఖ నుండి కేటాయించిన రూ.6 లక్షల వ్యయంతో ఈ షెడ్డు నిర్మాణం చేపట్టగా అది పూర్తయ్యే వరకు నిర్లక్ష్యమే చోటు చేసుకుంది. చివరి దశలో అసంపూర్తి పనులతో షెడ్డును అలాగే ఉంచడంతో కొన్ని మాసాలుగా వృథాగా ఉంటున్న క్రమంలో ఈ దుస్థితిపై గత సంవత్సరం నవంబర్ 8న 'నిర్మించారు...వదిలేసారు' అనే శీర్షికన 'వార్త' దినపత్రికలో కథనం ప్రచురితమైంది. దీనికి స్పందించిన సంబంధిత అధికారులు షెడ్డు



నిర్మాణానికి సంబంధించి మిగిలిన పనులు పూర్తి చేయించి దానిని అందుబాటులోకి తెస్తామని చెప్పినప్పటికీ అది ఉపయోగంలోకి రాలేదు. షెడ్డుకు కరెంటు బిగించి ఫ్యాన్లు, లైట్లు ఏర్పాటు చేయాల్సి ఉండగా ఆ దిశగా చర్యలు చేపట్టడం లేదు. అసంపూర్తిగా ఉన్న షెడ్డును స్వాధీనం చేసుకునేందుకు తొలుత స్థానిక వైద్యాధికారులు సుముఖత చూపనప్పటికీ ఆ తర్వాత ఉన్నతాధికారుల ఒత్తిడి మేరకు షెడ్డును కాంట్రాక్టర్ నుండి స్వాధీనం చేసుకున్నట్లు తెలిసింది. ఇదిలా ఉండగా ఆరు మాసాల క్రితం ఆసుపత్రిని సందర్శించిన కలెక్టర్ శశాంక యోగా షెడ్డును వెంటనే ఉపయోగంలోకి తీసుకురావాలని, ప్రాంగణంలో ఔషధ మొక్కలు పెంచాలని ఆదేశించారు. ఈమేరకు స్థానిక వైద్యాధికారిణి ఆధ్వర్యంలో షెడ్డు ముందు ఖాళీ స్థలంలో సుమారు ఇరవై రకాల ఔషధ మొక్కలు నాటి పెంచుతున్నారు. అయితే వాటికి కూడా పెన్సింగ్ ఏర్పాటు చేయకపోవడంతో పూర్తి స్థాయిలో రక్షణ కల్పించలేని పరిస్థితి నెలకొని ఉంది. కలెక్టర్ ఆదేశాల మేరకు మొక్కలు నాటే ప్రక్రియ పూర్తి చేసినప్పటికీ షెడ్డుకు విద్యుత్ సౌకర్యం మాత్రం ఏర్పాటు కాలేదు. నిరంతర యోగా తరగతులు నిర్వహించేందుకు ఇన్‌స్ట్రక్టర్‌ను నియమించారో లేదో కూడా స్పష్టత లేదు. కాగా ఈనెల 21న జాతీయ యోగా దినోత్సవం ఉన్నందున ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈ షెడ్డులోనే యోగా తరగతులు నిర్వహించాలని నిర్ణయించారు. ఇప్పటికైనా ఆయుష్‌శాఖ ఉన్నతాధికారులు నిరుపయోగంగా ఉంటున్న యోగషెడ్డుపై దృష్టి సారించి అందులో విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేసి ఒక ఇన్‌స్ట్రక్టర్‌ను కూడా నియమించాలని, నిరంతర యోగా తరగతులు నిర్వహించాలని మండల ప్రజలు, యువకులు కోరుతున్నారు.

# ప్రజాధనంతో పండుగలు చేసుకుంటున్న బిఆర్ఎస్

**గూడూరు,జూన్ 20, ప్రభాతవార్త**

తమ పథకాల ప్రచారం కొరకు ప్రజల ధనంతో పండుగలు చేసుకంటూ బిఆర్ఎస్ పాలకులు అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్ నియోజకవర్గ నాయకుడు డాక్టర్ మురళీనాయక్ ఆరోపించారు. మండలంలోని మర్రిమిట్ట గ్రామంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామాల్లోని రైతువేదికల్లో బహిరంగ సభలు ఏర్పాటు చేసి దశాబ్ది ఉత్సవాల పేరుతో ప్రభుత్వ అధికారుల సాక్షిగా తమ పార్టీ ప్రచారం చేసుకుంటున్నారన్నారు. తండాలను పంచాయతీలుగా ఏర్పాటు చేసి గొప్పలు చెప్పుకుంటున్న బిఆర్ఎస్ ప్రభుత్వం వాటి అభివృద్ధికి ఒరగబెట్టింది ఏమీలేదన్నారు. నిధుల లేమి కారణంగా సర్పంచ్‌లు అప్పులు చేసి ప్రభుత్వం నిర్ధేశించిన పనులు పూర్తి చేసారని, బిల్లులు రాక కొంతమంది ఆర్థిక ఇబ్బందులకు గురై ఆత్మహత్యలు కూడా చేసుకుంటున్న దయనీయ పరిస్థితులు నెలకొన్నాయన్నారు. ప్రభుత్వం నిధులు ఇవ్వకపోవడం వల్ల గ్రామ పరిపాలన కుంటుపడుతున్నాయన్నారు. గిరిజనులకు రిజర్వేషన్ శాతాన్ని పెంచినట్లు చెపుతున్నప్పటికీ దాని ద్వారా నేటి వరకు లబ్ధి పొందిన గిరిజనుడు లేడన్నారు. ఉద్యోగ నియామకాలు లేక విద్యావంతులైన నిరుద్యోగులు కూలీ పనులు చేసుకుంటున్న దౌర్భాగ్య పరిస్థితి నెలకొని ఉందన్నారు. రాష్ట్రంలోని బిఆర్ఎస్ పాలకుల కపట నాటకాలను ప్రజలు గమనిస్తున్నారన్నారు. రాష్ట్రంలో వైద్య ఆరోగ్య సేవల పరిస్థితి కూడా దయనీయంగా ఉందన్నారు. కార్పోరేట్ ఆసుపత్రులకు ఆరోగ్యశ్రీ బకాయిలు రూ.800 కోట్లు చెల్లించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చూపుతున్నందున్న పేదవాడికి కార్పోరేట్ వైద్యం దూరమైందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే ప్రజా సంక్షేమం పూర్తిస్థాయిలో సాధ్యమైందని, రాష్ట్రంలో తిరిగి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అన్ని వర్గాల సంక్షేమానికి, అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు.



ఇదిలా ఉండగా అంతకు ముందు సీతానాగారం శివారు భూక్యదస్రుతండా సమీపంలో ఉపాధిహామీ పనులు జరుగుతున్న ప్రదేశాన్ని సందర్శించిన మురళీనాయక్ అక్కడ కూలీలతో మాట్లాడి కాంగ్రెస్‌పార్టీ ఎన్నికల హామీల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శి చిట్టె వెంకటేశ్వర్లు, యూత్‌కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బొల్లికొండ మధు, జిల్లా సహాయ కార్యదర్శి అర్రెం వీరస్వామి, పూజారి శంకర్, చీకటి శ్రీనివాస్, వార్డుమెంబర్ శివకృష్ణ, వాగ్య, కిషన్‌రెడ్డి, లక్ష్మీనారాయణ, వీరస్వామి, ఆర్ నాగయ్య, ఎర్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# సమయపాలన పాటించని ప్రిన్సిపాల్

## హాజరు రిజిస్టర్ నిర్వహణ ఇష్టారాజ్యం

## కలవల మోడల్ స్కూల్‌లో నిర్వాకం

**కేసముద్రం, జూన్ 20, ప్రభాతవార్త**

నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆదర్శపాఠశాలలో నిర్లక్ష్యం రాజ్యమేలుతున్న పరిస్థితి మండలంలోని కలవల ఆదర్శ పాఠశాలలో నెలకొని ఉంది. బోధనా సిబ్బందిని, విద్యార్థులను క్రమశిక్షణగా ఉంచి విద్యాలయ సక్రమ నిర్వహణకు కృషి చేయాల్సిన ప్రిన్సిపాల్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ సమయ పాలన పాటించకుండా వ్యవహరిస్తున్న తీరు ఆదర్శ పాఠశాల నిర్వహణతీరుపై ప్రభావం చూపుతున్నదన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వ నిధులు లక్షల్లో వెచ్చించి అన్ని సదుపాయాలతో పేద



విద్యార్థులకు అందుబాటులోకి తెచ్చిన ఆదర్శ పాఠశాల నిర్వహణ ఇక్కడ వివాదాస్పదంగా మారింది. ప్రిన్సిపాల్ రూపస్ సమయ పాలన పాటించకుండా నిర్ధేశిత సమయాల్లో పాఠశాలకు రాకుండా విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు ఆరోపిస్తున్నారు. పాఠశాలలో బయోమెట్రిక్ హాజరు విధానం అందుబాటులో లేకపోవడం ప్రిన్సిపాల్‌కు కలిసొచ్చిన అవకాశంగా దొరికింది. హాజరు రిజిష్టర్లను కూడా ఆయన లేని సమయంలో దాచి ఉంచడం వల్ల విధులకు హాజరైన ఉపాధ్యాయులు సంతకాలు చేయలేని పరిస్థితి ఉందని ఆరోపిస్తున్నారు. ప్రిన్సిపాల్ వస్తే తప్ప తాము హాజరు రిజిష్టర్‌లో సంతకాలు చేయలేని పరిస్థితి ఉందని ఉపాధ్యాయులు ఆరోపించారు. ప్రిన్సిపాల్ పట్టింపులేని ధోరణి వల్ల పాఠశాల నిర్వహణ కూడా కుంటుపడుతున్నదని ఉపాధ్యాయులు ఆరోపించారు. ప్రిన్సిపాల్ వ్యవహారశైలి వల్ల పాఠశాల విద్యార్థులు కూడా పాఠశాలకు రావడానికి సముఖత చూపడం లేదని ఉపాధ్యాయులు తెలిపారు. కలవల ఆదర్శపాఠశాలలో నెలకొని ఉన్న ఈ పరిస్థితిపై ఉన్నతాధికారులు విచారణ జరిపితే మరిన్ని వాస్తవాలు వెలుగు చూస్తాయని, సమయ పాలన పాటించని ప్రిన్సిపాల్ పై చర్యలు తీసుకోవాలని

# ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా దినోత్సవం

**గూడూరు, జూన్ 20, ప్రభాతవార్త**



తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం విద్యా దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఈ వేడుకలను నిర్వహించారు. ఈమేరకు ఆయా పాఠశాలల్లో జాతీయ పతాకాలను ఎగురవేసి గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించారు. మొక్కలు నాటి హరితోత్సవం జరుపుకున్నారు. స్థానిక జిల్లా పరిషత్ బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన విద్యా దినోత్సవంలో పాల్గొన్న జెడ్పీటీసీ సుచిత్ర, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు కాసింలతో పాటు పలువురు ప్రజా ప్రతినిధులు విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, స్కూల్ యూనిఫామ్ పంపిణి చేసారు. ప్రభుత్వం అందజేసిన టివి ప్యానెల్‌ను లాంఛనంగా ప్రారంభించి డిజిటల్ తరగతులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానం ద్వారా విద్యార్థులు తమ విద్యా సామర్థ్యాలను పెంచుకోవాలని కోరారు. ప్రభుత్వం కల్పిస్తున్న అన్ని సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇంకా ఈ కార్యక్రమాల్లో ఎంపిడిఓ రోజారాణి, సర్పంచ్ రమేష్‌నాయక్, ఎంపిటిసి సభ్యుడు కత్తి స్వామి, నూకల సురేందర్, హెచ్‌ఎంలు కాంతారావు, స్వరూప, ఎస్ఎంసి చైర్మన్‌లు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు. ఇదిలా ఉండగా మండలంలోని తీగలవేణి ఉన్నత పాఠశాలలో కూడా హెచ్‌ఎం భిక్షపతి ఆధ్వర్యంలో విద్యా దినోత్సవాన్ని నిర్వహించారు.

# ఓటర్లజాబితా సవరణను పరిశీలించిన ఆర్డీఓ



**గూడూరు, జూన్ 20, ప్రభాతవార్త**

మండలంలో ఓటర్ల జాబితాపై జరుగుతున్న సర్వేను మహబూబాబాద్ ఆర్డీఓ కొమురయ్య మంగళవారం పరిశీలించారు. ఈమేరకు మండలంలోని నాయకపల్లి, బొల్లెపెల్లి, గూడూరు ప్రాంతాల్లో ఆయన పర్యటించి సర్వే జరుగుతున్న తీరును పరిశీలించారు. ఓటర్ల జాబితాలతో ఇంటింటికి తిరిగి సర్వే నిర్వహిస్తున్న బిఎల్ఓలు, విఆర్ఎలతో మాట్లాడిన ఆర్డీఓ ఓటర్ల వివరాల సేకరణకు సంబంధించిన పలు సూచనలు చేసారు. అనంతరం తహసిల్ కార్యాలయంలో సూపర్‌వైజర్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో సర్వే జరుగుతున్న తీరుపై సమీక్షించారు. కార్యక్రమంలో తహసిల్దార్ అశోక్‌కుమార్, డిప్యూటీ తహసిల్దార్ నాగరాజు, ఎఎస్ఓ సుమలత తదితరులు పాల్గొన్నారు.

# గూడూరులో నారా భువనేశ్వరి జన్మదిన వేడుక

**గూడూరు, జూన్ 20, ప్రభాతవార్త**

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు సతీమణి, ఎన్టీఆర్ ట్రస్ట్ చైర్మన్ నారా భువనేశ్వరి జన్మదిన వేడుకను టిడిపి నాయకుల ఆధ్వర్యంలో మంగళవారం గూడూరులో నిర్వహించారు. ఈమేరకు ఎన్టీఆర్ ట్రస్ట్ సహకారంతో గూడూరు ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఆక్సిజన్‌ప్లాంటు వద్ద కేక్ కట్ చేసి జన్మదిన వేడుక నిర్వహించారు. అనంతరం ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణి చేసారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షుడు రాంచందర్‌రావు, ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ వీరన్న, పార్టీ నాయకులు రాంచంద్రమ్మ, నరేందర్, శ్రీనివాస్, ప్రేమ్‌చంద్‌వ్యాస్, శ్రీను, భద్రు పాల్గొన్నారు.

# నేడు యోగా శిక్షణా శిబిరం

**గూడూరు, జూన్ 20, ప్రభాతవార్త**

ఈనెల 21న యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని గూడూరు ఆయుష్‌శాఖ హోమియో డిస్పెన్సరీకి చెందిన యోగా షెడ్డులో ఆరోజు ఉదయం యోగా శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నట్లు హోమియో వైద్యాధికారిణి రజిత తెలిపారు. ఆరోజు ఉదయం 7.30 గంటల నుండి గంట పాటు ఈ యోగా శిక్షణ ఉంటుందని, మండలానికి చెందిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని రజిత కోరారు.

# విద్య విశ్వమానవ ప్రగతికి తొలిమెట్టు

**అంగన్‌వాడీ పాఠశాల భవనం ప్రారంభం**

**నియోజకవర్గం కేసీఆర్‌వల్లనే బాగుపడింది**

**మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు**



**స్టేషన్‌ఘన్‌పూర్, జూన్ 20 ప్రభాతవార్త :** విద్య విశ్వమానవ ప్రగతికి తొలిమెట్టు అని, ఏ విద్యావేత్త అయినా తొలి అడుగు పెట్టేది ప్రాథమిక పాఠశాలల్లోనే అని పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. మంగళవారం మండలంలోని రంగరాయగూడెం గ్రామంలో పాల్వాయి వాసుదేవరెడ్డి జ్ఞాపకార్థం ఆయన కుమారుడు సుప్రీంకోర్టు న్యాయవాది పాల్వాయి వెంకటరెడ్డి తన సొంత ఖర్చులతో ఆ గ్రామపిల్లలకొరకు నిర్మించిన అంగన్‌వాడీ కేంద్ర ప్రారంభోత్సవ కార్యక్రమానికి మంత్రి దయాకర్‌రావు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ సుప్రీం కోర్టులో న్యాయవాదిగా విశేష కీర్తిని సంపాదించిన పాల్వాయి వెంకట్‌రెడ్డి తన తండ్రి జ్ఞాపకార్థం సొంత ఖర్చులతో అంగన్‌వాడీ కేంద్రాన్ని నిర్మించి ప్రభుత్వానికి ఇవ్వాలని సంకల్పించడం అభినందనీయం అన్నారు. సమాజంలో ప్రతీ వ్యక్తి తమ బాధ్యతలను సక్రమంగా నిర్వహించడం వలన దేశ ప్రగతికి దారి ఏర్పడుతుందన్నారు. అదేవిధగా రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలల అభివృద్ధికి కృషిచేస్తుందని అన్నారు. చాలామంది మూర్ఖులు తెలియక ప్రభుత్వంపై అవాకులు, చెవాకులు పేలుతున్నారని మండిపడ్డారు. నియోజకవర్గం కేసీఆర్ ప్రభుత్వంతోనే అభివృద్ధి చెందిందన్నారు. రంగరాయగూడెం ఆమ్లెట్ గ్రామమైన ఖాసీం నగర్‌కు రోడ్డు వేయిస్తానని మంత్రి ఈసందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య, డీడబ్ల్యువో జయంతి, ఆర్డీవో కృష్ణవేణి, ఏసీపీ రఘుచందర్, తహసీల్దార్ పూల్‌సింగ్ చౌహాన్, సర్పంచ్ మోదంపల్లి అనూష, ఎంపీటీసీ శైలజ అజయ్‌రెడ్డి, ఉపసర్పంచ్ అయిత రమేష్, సీడీపీవో ఫ్లోరెన్స్, జిల్లా నాయకులు తోట వెంకన్న, అజయ్‌రెడ్డి, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

# ఉత్తమ మున్సిపాలిటీగా జనగామ ఎంపిక

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** ఉత్తమ మున్సిపాలిటీగా జనగామ ఎంపికైంది. ఈసందర్భంగా తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల కార్యక్రమంలో భాగంగా సోమవారం హైదరాబాద్ రవీంద్రభారతిలో నిర్వహించిన హరితోత్సవం కార్యక్రమంలో హరితహారంలో రాష్ట్రస్థాయిలో ఉత్తమ మున్సిపాలిటీగా జనగామ ఎంపికైంది. ఈసందర్భంగా మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి చేతుల మీదుగా ఈ అవార్డును జనగామ చైర్‌పర్సన్ పోకల జమున లింగయ్య, కమిషనర్ జె.రజిత హాజరై అందుకున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపాలిటీకి ఉత్తమ అవార్డు రావడంపట్ల ఆనందం వ్యక్తంచేస్తు అవార్డుకు కృషిచేసిన ప్రతీ ఒక్కరికి ధన్యవాదాలు తెలియచేశారు.



# ప్రభుత్వ పాఠశాల్లోనే నాణ్యమైన విద్య

**ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి, జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా**

**రూ.15.70లక్షల నిధులతో అదనపు తరగతి గదులు ప్రారంభం**

**రూ.1.30లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన పౌర పర్యటన కేంద్రం ప్రారంభం**



**చిట్యాల, జూన్ 20, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కార్పోరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను పటిష్టం చేస్తుందని, ప్రభుత్వ పాఠశాల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి, జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రాలు అన్నారు. తెలంగాణ అవిర్భావ దినోత్సవ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మండలంలోని జడల్‌పేట గ్రామంలో మన ఊరు మనబడి కార్యక్రమంలో రూ.15.70లక్షల వ్యయంతో నిర్మించిన అదనపు తరగతి గదులను, ఫర్నిచర్, డిజిటల్ తరగతులను వారు ప్రారంభించారు. అలాగే జిల్లా గ్రంధాలయ సంస్థ ఆధ్వర్యంలో రూ.1.30లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన పౌర పఠన కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం సర్పంచ్ కామిడి రత్నాకర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశాన్ని ముఖ్య అతిధులుగా ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి, జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రాలు హజరై మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి అనేక ప్రజాసంక్షేమ కార్యక్రమాలను చేపట్టి అమలు చేస్తోందని చెప్పారు. గ్రామాలకు తాగునీరు, వ్యవసాయానికి సాగునీరు, ప్రజారోగ్యం, విద్యపై ప్రత్యేక దృష్టిసారించి ఆయా రంగాలను అభివృద్ధి పథంలో నడిపిస్తుందని పేర్కొన్నారు. మన ఊరు మన బడి కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక సదుపాయాలు కల్పించి, అదనపు తరగతి గదులను నిర్మిస్తుందని చెప్పారు. ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను పటిష్ట పరుస్తుందని తెలిపారు. విద్యతోనే అభివృద్ధి సాధ్యమని, వ్యక్తి మానసిక వికాసం విద్య ద్వారానే కలుగుతుందని స్పష్టం చేశారు. జిల్లా గ్రంధాలయ సంస్థ గ్రామంలో పౌర పఠన కేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకొని విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని కోరారు. విద్యార్థులు విద్యార్థి దశలోనే లక్ష్యాన్ని ఎంచుకొని, వాటి సాధన కోసం కృషి చేయాలని కోరారు. సామావేశంలో అదనపు కలెక్టర్ దివాకర, గ్రంధాలయ ఛైర్మన్ బుర్ర రమేష్, డిఇఓ రామ్‌కుమార్, ఎంపపి దావు వినోద-వీరారెడ్డి, జడ్పీటీసీ గొర్రె సాగర్, ఎంపిడిఓ రామయ్య, తాసీల్దార్ సుమన్, మండల పార్టీ అధ్యక్షుడు ఆరేపల్లి మల్లయ్య, ఉపసర్పంచ్ శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, స్థానిక ప్రజాప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఏఐఎస్‌బీ 73వ వార్షికోత్సవాల పోస్టర్ల ఆవిష్కరణ

**ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 20 ప్రభాతవార్త :** అఖిలభారత విద్యార్థి బ్లాక్ ఏఐఎస్‌బి 73వ వార్షికోత్సవాల పోస్టర్ల ఆవిష్కరణ కార్యక్రమం హన్మకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కేయూలో జరగగా ముఖ్యఅతిథిగా ఏఐఎస్‌బి రాష్ట్ర అధ్యక్షులు హకీమ్ నవీద్ పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా వార్షికోత్సవాలను ఘనంగా నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వరంగల్ ఉమ్మడి జిల్లా కన్వీనర్ రోహిత్, ఉమ్మడి జిల్లా నాయకులు సతీష్, పూర్ణ, పవన్, హరికృష్ణ, ప్రవీణ, దిలీప్, రాజు, కిరణ్ పాల్గొన్నారు.











